VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం * * Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 21] విజయవాడ 13—4—1966 బుధవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటువ్వారా	పోస్టువ్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

టెలిఫోన్ కేబుల్స్ ఉత్పత్తి
కలకత్తా సమీపంలో

కలకత్తా, ఏప్రిల్ 12

భూగర్భంలో టెలిఫోన్ మార్గాలు చేయడానికి అవసరమైన స్టాండర్డ్-2 కో యాక్సియల్ కేబుల్స్‌ను కలకత్తా సమీపంలో హిందుస్తాన్ కేబుల్స్ ఫ్యాక్టరీలో తయారుచేయడం ప్రారంభించారు.

మైకేల్ స్కాట్ భారత వ్యతిరేక చర్యలపట్లలోక్ సభలో తీవ్రవిమర్శ

నాగశాంతిసంఘసభ్యుని పైతీసుకొనే చర్యలనుగురించిఆలోచిస్తామనిశ్రీస్వరణ్ సింగ్ ప్రకటన

బెంగుళూరులో 12వేలమందికార్మికుల నిరసన సమ్మె

బెంగుళూరు, ఏప్రిల్ 12

బెంగుళూరులోని హిందూస్తాన్ ఎయిరో నాటిక్స్ లిమిటెడ్, భారత ఎర్త్‌మూవర్స్ లిమిటెడ్‌లలోని 12 వేల మంది ఉద్యోగులు నేడు నిరసన సమ్మె చేశారు.

కంపెనీల లాభాలనుబట్టి బోనస్ చెల్లించాలని కార్మికులు డిమాండు చేస్తున్నారు.

సమ్మె నూటికి నూరుపాళ్ళూ విజయవంతమైంది. శుక్రవారం ఉదయం ప్రారంభమైన షిఫ్టులు ఒక్కటుకూడా జోషుగా లేదు. ఈ సమ్మెకు వివిధ కార్మికసంఘాలు పిలుపిచ్చాయి.

విమానసంస్థ కొత్తసర్వీసులు
లోక్‌సభలో శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

భారత విమాన సంస్థలు చెయిన కొత్త సర్వీసులను యేర్పాటు చేయడానికి తగిన విధానాన్ని పరిశీలించడానికి రవాణా, పౌరయాన మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అంగీకరించారు.

శ్రీ విభూతి మిశ్రా, యింకా కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ సంజీవరెడ్డి, దిక్కుడ అర్థికంగా లాభముండుందో ఆక్కడ కొత్తమార్గాలను యేర్పాటు చేయాలన్నదే ప్రస్తుత విధానమని అన్నారు.

కొత్త సర్వీసులపట్ల ఈ విమానమార్గాల పట్ల దేశాభివృద్ధి ప్రత్యేక మయిన శ్రద్ధచూపించి ఆయా రూట్లలో యేర్పాటు చేయడం జరిగిన సర్వీసులు సమర్థంగా నడ్డం జరిగితే నష్టభరితం యిచ్చడానికి తయారయితే అలాంటి సర్వీసులను యిచ్చడానికి భారత విమానసంస్థ సిద్ధంగా వున్నదని అయన అన్నారు.

పీహార్‌లో, ఉత్తర పీహార్‌లు కలపాలన్న ప్రతిపాదనను శ్రీ విభూతి మిశ్రా తెచ్చారు. దెహ్రాడూన్, గోరఖ్‌పూర్‌లు ముఖ్యమైనవి. వీటిని కలిపి ఒక్క విమానసర్వీసును యేర్పాటు చేయాలని కొంతమంది సభ్యులు అన్నారు.

రవాణామంత్రి చెల్లడించిన విధానం సరియైనది కాదని, శ్రీ మాథుర్ శ్రీ రంగాలు సిహాల్ చేశారు.

లాభం వున్నా లేకపోయినా ముఖ్యమైన సర్వీసులను ప్రభుత్వం నిర్వహించాలని ప్రభుత్వం హామీ యిచ్చింది నిజంకాదా అని వారు ప్రశ్నించారు.

లాభాయం లేని ముఖ్యమైన సర్వీసుల కోసం కోటి రూపాయలు కేటాయించ లేదా అని వారు అడిగారు.

సరిహద్దురోడ్ల నిర్మాణాలకు రు. 14 కోట్లు
లోక్‌సభలో శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

జమ్ము సరిహద్దు ప్రాంతాలలో 610 మైళ్ళ పరిధి సంబంధించిన రోడ్డు నిర్మించవలసిన పథకం తయారు చేయడం జరిగింది అని ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభమయినాయని రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ పథకానికి మొత్తం 14 కోట్ల రూపాయలు వ్యయమవుతుందని అంచనా వేయడమైనదని అయన శ్రాతపూర్వక సమాధానం చెబుతూ అన్నారు.

విచ్ఛిన్నకర చర్యలు సాగిస్తున్న ఆ ద్రోహిని దేశంనుండి బహిష్కరించమని సభ్యులడిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

భారత వ్యతిరేక చర్యలను పాల్పడుతున్న నాగా శాంతిసంఘ సభ్యుడు మైకేల్ స్కాట్‌ని లోక్‌సభ సభ్యులు నేడు తీవ్రమైన ధోరణిలో విమర్శించారు. స్కాట్‌పై తీసుకొనదగిన చర్యలను గురించి కేంద్ర ప్రభుత్వం త్వరలో ఆలోచించగలదనివిదేశాంగమంత్రిసభలో ప్రకటించారు.

నాగా తిరుగుబాటుదారులతో ప్రస్తుతం జరుగుతున్న సంప్రతింపులు దుగుసిన అనంతరం మైకేల్ స్కాట్ గురించి యేమి చేయదలచినదీ, ప్రభుత్వం ఘనంగా తేలియజేస్తుందని అని విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

నాగా సమస్య విషయంలో స్కాట్ వ్యవహరిస్తున్న తీరుపట్ల సభ్యులు ఆగ్రహపూరితంగా మంత్రిని ప్రశ్నలతో ముంచెత్తారు.

స్కాట్ నాగా సమస్యను పురస్కరించుకొని, ఐ. రా. స. పని పూర్తిగా విషయాన్ని నాగా తిరుగుబాటుదారులకు తమ భాగంలో ప్రచారంచేసివ్వడంద్వారా భారత ప్రభుత్వానికి నిరసన లేఖ రాసిన పుమంతు, సభ్యులు ప్రస్తావించారు. "భారత వ్యతిరేక నాగా పక్షపాత" వైఖరి తీసుకుంటున్న స్కాట్‌ను పని చేయండంది వెళ్లగొట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

మంత్రి సమాధానం

నాగా సమస్యలో జోక్యం కల్పించుకోవడం ఐ. రా. స. పని పుట్టుక మన ప్రభుత్వం గుర్తించడం లేదు. ఐ. రా. స. గానీ, బర్మా ప్రభుత్వంగానీ స్కాట్ పుత్తాన్నిపట్టించుకోలేదు. బర్మా ప్రభుత్వం ఆయన చర్యపట్ల తన అసంతృప్తిని ప్రకటించింది. మనకు మిత్రదేశంగా బర్మా చాలా స్పష్టమైన వైఖరి తీసుకున్నది, అందుకని మనకు హాని కల్గించగల స్కాట్ చర్యను విమర్శిస్తుంది అని శ్రీ స్వరణ్‌సింగ్ తన సమాధానంలో చెప్పారు.

హెచ్.సి. మాథుర్ పరిశీలించిన సభ్యులు కలిసి అడిగిన అప్రధాన ప్రశ్నకు మంత్రి పైజవాబు చెప్పారు.

శాంతి సంఘమిషలతో, ఆయన మనపట్ల జరుపుతున్న యీ కవ్వింపు చర్యలకు సమన్యాయం ఎలా సమర్థనీయం అని శ్రీ మాథుర్ ప్రశ్నించారు.

మైకేల్ స్కాట్ ఐ.రా.స.కు పత్రికలు రాసిన విషయం ప్రభుత్వానికి తెలుసు. అయితే దాని ప్రయోజనమేమో మనకు తెలియదు. మన అంతరంగిక సమస్యను, అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని మనం అనుమతించబోము అని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు. ఆయన ఏకపక్ష అభిప్రాయాలను ప్రకటించడం ప్రభుత్వానికి సమంజసమే, అనిమాత్రం మంత్రి చెప్పారు.

మైకేల్ స్కాట్ చర్యలు దేశద్రోహకర మైనవికావా? అని శ్రీ మాథుర్ సూటిగా ప్రశ్నించారు. ఆ చర్యలను స్కాట్ ఇచ్చే సంజాయిషీ ఏమిటని ఆయన ప్రశ్నించారు.

విదేశాంగ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ ఈ విషయాలను స్కాట్ దృష్టికి తెచ్చి, ఆ చర్యల పట్ల ప్రభుత్వ అసంగీకారాన్ని కూడా ఆయనకు తెల్పామని మంత్రి చెప్పారు.

మైకేల్‌స్కాట్ తన సమాధానంలో తాను శాంతిసంఘ సభ్యుడనని, నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి ప్రయత్నిస్తానని తెలియచేసినట్లు మంత్రి చెప్పారు.

శ్రీ దినేష్‌సింగ్ ఇంకా ఇలా అన్నారు: "ఆయన చేసిన పనినిబట్టి, ఆయన పక్షపాత వైఖరిని ప్రదర్శించారనేది స్పష్టమౌతున్నది. నిజానికి ఒక్కొక్క నాగాలపట్ల మొదటి నుండీ ఆయన పక్షపాత వైఖరినే ప్రదర్శిస్తున్నారు."

సంధానకులుండి ఎప్పటికీ దూరంగా వుండాలని ప్రభుత్వం భావించడంలేదని, అజ్ఞాత నాగాలతో ఎల్బాసాన్ని సంచేస్తున్నదితో శాంతిసంఘంతో మైకేల్‌స్కాట్‌కు సంబంధం కల్గించడం జరిగినదని మంత్రి చెప్పారు.

మైకేల్ స్కాట్ ఒక పక్షం కొమ్ముకాని వ్యవహరించడానికి తయారయిన చర్యల సందర్భంగా అడుగుపట్ల ఎలాంటి ప్రమేయం లేదనీ శ్రీ దినేష్ తెలిపారు.

మరికొందరు సభ్యులడిగిన ప్రశ్నలకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానం చెబుతూ నాగ సమస్యను అంతర్జాతీయ సమస్యగా తయారు చేయడానికి, ప్రయత్నించడం జరుగుతుందనడానికి సూచనలేవీ కనిపించడం లేదని సూచించడం పంటివి మైకేల్‌స్కాట్ చర్యలు భారతదేశ ప్రయోజనాలకు అత్యంత విపత్కరమని భారత ప్రభుత్వం నిస్సందేహంగా భావిస్తున్నది. ఈ విషయాన్ని అయనకు స్పష్టం చేశాం అని అన్నారు.

శ్రీ భగవతీదేవీ అడాన్: చేశాన్నుండి అయన్నెందుకు బయటకు పంపించి వేయరు?

శ్రీ స్వరణ్‌సింగ్: సమాధానం చెబుతూ మైకేల్ స్కాట్ తన చర్యల గురించి పంపిన సంజాయిషీ ఏ మాత్రం అంగీకారమైనదిగా కాదు: ఆయన తీసుకున్న చర్యలు సక్రమమైనవి కావని అయన నైతికం గుర్తించారు. స్కాట్ వివరాన్ని వ్యక్తంచేశారు అని అన్నారు.

ప్రణాళికా సంఘంతో ఆహారమంత్రికి విభేదాలు
లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

వ్యవసాయ విధానంలో ప్రణాళికా సంఘంతో తనకు యెలాంటి పొరుకమైన భేదాభిప్రాయాలు లేవని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంనేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ సి. అర్. చక్రవర్తి, తదితరులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ వ్యవసాయ అభివృద్ధి విధానానికి ప్రణాళికా సంఘం సహాయం చేస్తున్నందుకు తానుసంతోషంగా వున్నానని అయన అన్నారు.

వ్యవసాయ విధానంపై ఆహార మంత్రికి, ప్రణాళికా సంఘానికి తీవ్రమైన వైరుధ్యాలున్నాయని పత్రికలలో వచ్చిన వార్తలను సభ్యులు ప్రస్తావించారు.

జూన్‌లో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారత ప్రధాని చే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఏప్రిల్ 12

దు 150 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు జూన్ మాసంలో ప్రారంభోత్సవం చేయడానికి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానించానని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

జూన్ మాసంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి 6 లక్షల ఎకరాలకు నీరు పారలభం జరుగుతుందని ఆయన చెప్పారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టును 1955 డిసెంబరు 10 వ తేదీన శంకుస్థాపన చేసిన జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాన్ని నాగార్జున సాగర్‌కాల్వ పక్కన ఒక్కటి నెలకొల్పాలని, అలాగే లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహాన్ని సాగర్‌కాల్వ ఎడమ వైపు నెలకొల్పాలని సంకల్పించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ఈఏడాది ఆంధ్రకు 8½ లక్షల టన్నుల ఎరువులు:
కేంద్ర ప్రభుత్వ వాగ్దానం: ముఖ్యమంత్రి వెల్లడి

హైద్రాబాద్, ఏప్రిల్ 12

1966-67 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు 8½ లక్షల టన్నుల రసాయనిక ఎరువులను సరఫరా చేయడానికి కేంద్రం అంగీకరించిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

వ్యవసాయ మంత్రులు, ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరైన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుండి యిక్కడకు వచ్చిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెల్పారు.

మన రాష్ట్రానికి 15 లక్షల టన్నుల ఎరువులు కావలసి వున్నవని, అయితే దేశంలో ఉత్పత్తిఅయే ఎరువులు దిగుమతి చేసుకొనే ఎరువులు మొత్తం కలిపి 45లక్షల టన్నుల అమోనియా సల్ఫేట్‌కన్నా ఎక్కువ అయిన చెప్పారు.

1966-67 సంవత్సరంలో 970 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పండించాలనే పథకంలోభాగంగా, రైతులు గోడౌన్‌మొదలైన అధికోత్పత్తికి వీలైన రకాల ధాన్యాన్ని 6 లక్షల ఎకరాలలో పండించడానికి, 5 లక్ష ఎకరాలలో, ఎక్కువదిగుబడిని చేర్చడంతోనాన్నుచేయడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

అధికోత్పత్తికి వీలైన రకాల పంటలను ఎక్కువమొత్తాలుల్లో ఎరువులను, చీడనివారక మందులను వాడవలసి వుంటుందని అయన అన్నారు. అయితే ఈ కొత్త పథకం పంటలను వేసే భూములకు ఎక్కువగా ఎరువులను సప్లయి చేయవలసిన దుస్థితి. నీటి సౌకర్యం ఉండే మిగతా 8½ లక్షల ఎకరాలలో పంట సక్రమమనేయడమని, వాటికి కనీస అవసరాల మేరకైనా ఎరువులు సరఫరా అయేట్లు చూస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

రైతులకు పెట్టుబడిగా ఋణ సహాయాన్ని అందించవలసిందిగా కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని ముఖ్యమంత్రి చెప్పారు.

వ్యవసాయ పనులుగాను రాష్ట్రంలో రైతులకు దు 162 కోట్ల ఋణం అవసరమై ఉండగా సహకారసంస్థలు, తక్కావీలుకాలు మొదలైన వాటిద్వారా మొత్తం 35 నుండి 45 కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వం రైతులకు అందజేయ గల్గుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విధంగా రైతులకు కావలసిన సరఫరాల సౌకర్యాలు మొత్తంలో నాల్గవవంతు మాత్రమే అందజేయబడుతున్నదని అయన చెప్పారు. రిజర్వుబ్యాంకులో సంప్రదించి సకాలంలో రైతులకు పెట్టుబడుల్లో ఋణ సహాయం అందేట్లు చూడవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరానని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ సంవత్సరానికి 5.4 లక్షల టన్నుల బియ్యం దిగుమతి
లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ప్రస్తుత సమస్యాత్మక పరిస్థితి యీ సంవత్సరంలో 5.4 లక్షల టన్నుల బియ్యం దిగుమతి కావచ్చునని ఆహార స్టేట్ మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

దేశంలో అన్ని రేషనుపద్ధతి రోజుకు 40 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల దిగుమతి అవుతున్నదని అయన అన్నారు.

భారత ప్రధాని నేపాల్ పర్యటన

రంగూన్, ఏప్రిల్ 11

నేపాల్ ప్రభుత్వ ఆహ్వానాన్ని అంగీకరించి యీ సంవత్సరంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్ వస్తున్నట్లు అవుతుంది. ఈ విషయం నేడు ఇక్కడి వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఖారీ ప్రాజెక్టులపై కేంద్ర నిర్వహణ
లోక్‌సభలో సభ్యుల డిమాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నీటిపారుదల, విద్యుత్ శక్తికిసంబంధించిన, ఖారీ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం తీసుకొని వాటికి తగిన ఆర్థికసహాయం కేంద్రమే చేయాలని నేడు లోక్‌సభలో అనేకమంది సభ్యులు డిమాండ్ చేశారు.

నీటిపారుదల: విద్యుత్శక్తి పథకాలపై నేడు లోక్‌సభలో చర్చ తిరిగి ప్రారంభంకాబడిన సందర్భంగా అనేకమంది సభ్యులు యీ డిమాండ్ చేస్తూ అనేక రాష్ట్రాలమధ్యగల సమస్యలను ప్రస్తావించారు.

నర్మదాలోయ అభివృద్ధికై కోసలాకమిటీ తయారుచేసిన నివేదిక (కొత్త) దొల్లగా వుందని, రాష్ట్రానికి ఎలాంటి లాభం లేకపోగా సమస్యప్రదేశ్‌లో అనేక గ్రామాలు మునిగిపోతాయని జనసంఘ సభ్యుడు శ్రీ అల్.పి. వాడే అన్నారు.

సాధారణ ఎన్నికలు దగ్గరపడ వస్తున్న పరిణతంగా జనసంఘ సభ్యుడు ప్రాంతీయ దురాభిమానాన్ని లేవనెత్తుతున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జస్వంత్ మెహతా అన్నారు.

నర్మదా ప్రాజెక్టు జాతీయ ప్రాముఖ్యత గల సమస్య అని, దానిని జాతీయ స్థాయిలో పరిశీలించాలని అయన అన్నారు.

ఈ ప్రాజెక్టును తగిన పరిష్కారమార్గం కనుగొనేందుకు ఆ యా రాష్ట్రాల సహకారాన్ని కేంద్రం యేర్పాటు చేయాలని అయన అన్నారు.

శ్రీ సి.అర్. జనక్క (మైసూరు-కాంగ్రెస్) గతరోజు ప్రసంగాన్ని ప్రారంభిస్తూ ఎగువ కృష్ణ ప్రాజెక్టుతో సహా ఖారీ ప్రాజెక్టులను కేంద్రం నిర్వహించి అర్థిక సహాయం చేయాలని అన్నారు.

కృష్ణా గోదావరి సమస్యపైన సమాధానయుతమైన, సక్రమమైన, త్రిబ్యునల్ పరిష్కారం పొందాలంటే ఒప్పందాన్ని సవరించాలని అయన అన్నారు.

కావేరిజలాల 1924 లో జరిగిన ఒప్పందం వల్ల మైసూరు రాష్ట్రానికి చాలా నష్టం కలిగిందని, దానినిసహా పునఃపరిశీలించాలని అయన అన్నారు.

శ్రీ వై.యల్.రావు ప్రసంగం

విద్యుత్శక్తి అభివృద్ధి పథకాలకు సంబంధించిన కేంద్రాలను త్వరితగతిని సాగించేందుకు నీటిలో ఒక సాంకేతిక వ్యవహారాల కమిటీని యేర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ వై. యల్. రావు అన్నారు.

పథ్నే 15 సంవత్సరాలలో సంవత్సరానికి 30 లక్షల కిలోవాట్ల లేదుకు పెంచుతూంటూ 1980 నాటికి 6 కోట్ల కిలోవాట్ల ఉత్పత్తిని చేరానికి పుంజగలదని శ్రీ రావు అన్నారు.

నీటిపారుదల, విద్యుత్శక్తి రంగంలో యెనలేని విజయం సాధించబడిందని అయన అన్నారు.

గత సంవత్సరం బడ్జెట్ పై జరుగు సమావేశం చెప్పినప్రకారం తృతీయ పంచవర్ష ప్రణాళిక అయిన సంవత్సరంలో 30 లక్షల ఎకరాలలో నీటి పారుదల, 30 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని చెప్పినదని డాక్టర్ రావు అన్నారు.

1966 మార్చి లభ్యమయ్యే 20 లక్షల ఎకరాలకి నీరు లభ్యమౌతుందని పథ్నే జూన్‌లో పంటలు ప్రారంభించేముందు యింకొక 10 లక్షల ఎకరాలకి నీరు అందజేయబడుతుందని అన్నారు.

1966 మార్చినాటికి 20 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని యీ సమాచారం, పథ్నే సమావేశంలో 5 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయగలదని అయన అన్నారు.

పాకిస్తాన్ పన యంత్రాలను అమ్మేసి

(మిగతా 5 వ పేజీలో)

దక్షిణ వియత్నాం
దానంగ్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు
ప్రధాని కీని బర్తరఫ్ చేయాలని డిమాండ్

దానంగ్, ఏప్రిల్ 12

దక్షిణ వియత్నాం ప్రధాని గ్యూమెన్ కావోకీని, సైనిక ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ దానంగ్ నగరంలో నేడు వేల మంది ప్రదర్శనలు జరిపారు.

కొద్దిరోజులుగా యీ నగరం ప్రశాంతంగా వుంది. ప్రదర్శనలలో వేలమంది ప్రజలతో పాటు 10 వందల మంది సైనికులు, అనేక వందలమంది పోలీసులు వున్నారు. దానాంగ్ ముఖ్యవీధులగుండా వూరేగింపు జరిపారు.

వచ్చే ఫిబ్రవరి నెల 19-26 తేదీలలో జనరల్ ఎన్నికలు
ప్రధాన ఎన్నికోద్యోగుల సభ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

1967 లో జరిగే సాధారణ ఎన్నికలను ఒక వారం రోజులలో పూర్తి చేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం చేసిన సూచనను ప్రధాన ఎన్నికోద్యోగుల సమావేశం నిన్న అమోదించింది. 1962 లో ఎన్నికలు పక్షరోజుల కాలంలో నిర్వహింపబడినాయి.

పదహారు రాష్ట్రాలు, కొమ్మిది కేంద్ర పాలిత ప్రాంతాలలో చెయిన ప్రధాన ఎన్నికాధికారులు సమ్మిళితమే మేనకి కేంద్రం అయిన న్యూఢిల్లీలో సమావేశ మవుతున్నారు.

ఫిబ్రవరి 19-26 మధ్య ఎన్నికలు జరిగిపోవాలన్న శ్రీ సుందరం సూచనను కూడా సమావేశంలో ఎన్నికల అధికారులు అమోదించారు.

ఒక్కొక్క శాసనసభ నియోజకవర్గంలో ఒకే రోజు సమ్మిళితం జరిగి పోవాలనీ, ఒక్కొక్క పార్లమెంటరీ నియోజకవర్గంలో రెండురోజులకు మించి ఎన్నికలు జరగకూడదనీ, అయిన చేసిన సూచన కూడా అమోదించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల ఎన్నికలలోరెండు రోజులు మధ్య ఉండి రెండురోజులు వ్యవధి వుండాలని కొందరు సభ్యులు సూచించారు. కమిషనరు దానిని స్వీకరించారు.

ఓటర్ల సౌకర్యంకోసం రాబోయే ఎన్నికలలో గత సార్వత్రికంకన్న ఎక్కువ పోలింగ్ స్టేషన్లను ఏర్పరచాలన్న సూచనను సమావేశం కూడా ఆమోదించింది. మీనా వచ్చే ఎన్నికలలో రెండున్నర లక్షల పోలింగ్ స్టేషన్లు వుంటాయి.

ఓటర్ల జాబితాలు దాదాపు సరిగ్గా వుండాలనీ, అవి సరిగ్గా వుండేట్లు చేయడానికి కొన్ని సిఫారసులు కూడా అయినట్లు అయినట్లు అయినట్లు

విశాలాంధ్ర

ఆత్మ విశ్వాసం, దృఢదీక్ష

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 23 వ మహాసభ జయప్రదంగా ముగిసింది. ఈ మహాసభ చర్చలపట్ల వివిధ దేశాలలో ముఖ్యంగా భారత దేశంలో వెల్లడైన ఆసక్తినిబట్టి ఈ మహాసభకు గల అంతర్జాతీయ ప్రాముఖ్యం వెల్లడి కాగలదు.

నేటి ప్రపంచ రాజకీయాలలో సోవియట్ గణనీయమైన పాత్ర వహిస్తున్నది. ప్రపంచశాంతి శక్తులకు సోవియట్ పెట్టనికోట. సామ్రాజ్యవాద యుద్ధోన్మాదులకు సింహస్వప్నం. బడుగు దేశాల ఆర్థికాభివృద్ధికి నిస్వార్థ మిత్రదేశం.

కనుకనే ఆర్థిక వ్యవసాయ రంగాలలో సోవియటు సాధిస్తున్న ప్రగతి ఆ దేశ ప్రజలకు మాత్రమే గాక భారత్‌వంటి బడుగు దేశాలకు ప్రత్యేకంగా హర్షదాయకం.

గత ఏడేండ్ల ప్రణాళికా కాలంలో సోవియట్‌లో జాతీయాదాయం 200 శాతం పెరిగింది. పారిశ్రామిక కోత్పత్తి 60 శాతం పెరిగింది.

1966 – 70 సంవత్సరాలకు గాను తయారుచేసిన అయిదేండ్ల ప్రణాళికలో పారిశ్రామికోత్పత్తి 150 శాతం పెంచాలని జారీయాదాయాన్ని 38–41 శాతం, సగటుఆదాయాన్ని 30 శాతం, పెంచాలని లక్ష్యాలు చేపట్టబడ్డాయి.

వ్యవసాయ రంగంలో సాలీనా 25 శాతం అభివృద్ధి సాధించాలని మహాసభ ఆమోదించిన ప్రణాళిక నిర్దేశిస్తున్నది.

పారిశ్రామిక రంగంకంటే వ్యవసాయ రంగం వెనుకబడి ఉన్నవాస్తవాన్ని గుర్తించి ఆ రంగంలో అభివృద్ధికి సోవియట్ నూతన ప్రణాళిక ప్రత్యేకశ్రద్ధ ప్రదర్శిస్తున్నది. కేవలం లక్ష్యాలను చేపట్టటమేగాక ఆ లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలనే దీక్షతో, అందుకవసరమైన నిర్మాణ పరిపాలనా సంస్కరణలను సోవియట్ ప్రవేశపెట్టింది.

ఉత్పత్తిలోని వికేంద్రీకరణ, ప్రతి పరిశ్రమ, క్షేత్రం లాభసాటిగా నిర్వహించ బడాలనే నిర్దేశం నూతన సంస్కరణలలో ముఖ్య అంశాలు. ఈ రెండు మార్పులద్వారా పెట్టుబడిదారీ విధానంలోని అంశాలను సోవియట్ స్వీకరిస్తున్నదంటూ అటు పెట్టుబడిదారీదేశాలవారు, ఇటు పిడివాద దోరణిలో ఉన్న చైనా నాయకులు ఉభయులూ దుష్ప్రచారం చేస్తున్న విషయం విదితమే.

కాగా పై రెండు మార్పులలోనూ సోషలిస్టు ఆర్థిక సూత్రాలకు విరుద్ధమైనదేమీలేదు. ఒక పరిశ్రమ లేక క్షేత్రం లాభసాటిగా నడపటానికి, ఆ లాభం అంతా ఎవరో ఒక పెట్టుబడిదారుకు దఖలు పడటానికి, ఎంతో వ్యత్యాసమున్నది. ఇందులో మొదటి అంశంమాత్రమేసోవియట్‌లో ఉన్నది. రెండవ అంశంసోవియటులో మచ్చుకు కూడా లేదు. అది కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థకుగల ప్రత్యేకత. ఈ రెంటినీ కొందరు ఉద్దేశపూర్వకంగా గందరగోళ పరచటమే శోచనీయం.

1955 లో జరిగిన 20 వ మహాసభ నాటినుండి అంతర్జాతీయ రాజకీయాలలో సోవియట్ క్రియాశీలమైనప్రముఖపాత్ర వహించనారంభించింది. విభిన్నసాంఘిక వ్యవస్థల మధ్య శాంతియుత సహజీవన సూత్ర ప్రచారం, మూడో ప్రపంచ యుద్ధాన్ని శాంతిశక్తులు నివారించగలవనే శాంతి శంఖారావం, ఈ రెండూ ఇరవయ్యో పార్టీ మహాసభకు అంతర్జాతీయ ప్రాముఖ్యం ఇచ్చాయి. ఆ మూలసూత్రాలను, గత పది సంవత్సరాలుగా, సోవియట్ చిత్తశుద్ధితో, దృఢదీక్షతో అనుసరిస్తున్నది.

21,22 మహాసభలలోనూ తిరిగి 23 వ మహాసభలోనూ ఆ విషయం స్పష్టం చేయబడ్డది.

పెట్టుబడిదారీ, సోషలిస్టు వ్యవస్థల మధ్య ప్రపంచ వ్యాపితంగా జరుగుతున్న ఆర్థిక పోటీలో చిట్టచివరకు సోషలిస్టు వ్యవస్థదే పైచేయికాగలదన్న వాస్తవం అనుక్షణమూ నిరూపితమౌతున్నది. ప్రపంచ పరిణామాలపై సోవియట్ కలిగిస్తున్న ప్రభావానికంతటికీ, సోషలిస్టుఆర్థిక వ్యవస్థయుత్పన్నమే మూలకారణం.

కనుకనే ఈ పరిణామాన్ని భగ్నం చేయటానికి సామ్రాజ్యవాదులు పన్నాగం పన్నుతున్నారు. బడుగుదేశాల అంతరంగిక వ్యవహారాలలో సాయుధ జోక్యం కల్పించు కోవటంద్వారా యుద్ధ జ్వాలలనుఅమెరికన్ సామ్రాజ్యవాదులు రగుల్చుతున్నారు.

వియత్నాంలోఅమెరికన్ సామ్రాజ్యవాదుల సాయుధ జోక్యం ఇందుకు ప్రత్యక్షనిదర్శన. ఉ.వియత్నాం ప్రజల వీరోచిత పోరాటానికి సోవియట్ అపారమైన సాయం అందచేస్తున్నది. సోవియట్‌పార్టీ మహాసభకు ఉత్తర దక్షిణ వియత్నాంలనుండి ప్రతినిధులు హాజరయ్యారు. సోవియట్ సహాయంతో అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధ విస్తరణ పథకాలను ఓడించగలమని వారు ఆత్మ విశ్వాసం ప్రకటించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులు వియత్నాంలో తమ యుద్ధవిస్తరణ విధానాలను విసర్జించకపోతే సోషలిస్టు దేశాలన్నీ మరింత హెచ్చుగా వియత్నాం ప్రజలకు సైనిక, ఆర్థిక సహాయాన్ని అందచేయగలవని సోవియట్ పార్టీ 23 వ మహాసభ తీర్మానించింది,

సామ్రాజ్యవాద యుద్ధోన్మాదుల కిదొక హెచ్చరిక.

సోవియట్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ తననివేదికలో ఇలాఅన్నాడు,

"సామ్రాజ్యవాదుల దురాక్రమణ ధోరణి పెరిగినమాట నిజం. అయితే దానిఅర్థం ప్రపంచ శక్తుల బలాబలాలలో మార్పు వచ్చిందని అర్థంకాదు. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పైరుధ్యాలు ఆనాటి కానాడు తీవ్రతరమౌతున్న వనేవిషయాన్ని. ఈ దురాక్రమణధోరణి తెలియస్తున్నది. సామ్రాజ్యవాదులు ఏ పద్ధతులు, ఏ మార్గాలు అవలంబించినా, చారిత్రిక పరిణామం ప్రగతిని అదిమార్చగల స్థితిలో లేదు. ఇటీవల కాలంలోజరిగిన ఘటనలే ఆవిషయాన్ని స్పష్టంచేస్తున్నాయి."

పై మాటలలో వ్యక్తమైన దూరదృష్టి సోవియట్ పార్టీ మహాసభ చర్చలన్నిటిలోనూ వ్యక్తమౌతున్నది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన సిద్ధాంత విభేదాలను, చీలికలను సూత్రబద్ధ ప్రాతిపదికపై పరిష్కరించి కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను పునః స్థాపించుటకు సోవియట్ నిత్యమూ ప్రయత్నిస్తున్నది. నిజానికి ఈ విభేదాలను అవకాశంగా తీసుకొనే వియత్నాంలో అమెరికన్లు దురాక్రమణ యుద్ధం యింతకాలంగా సాగించగలుగుతున్నారు. కనుక అంతర్జాతీయ కమ్యూనిస్టుఉద్యమ ఐక్యతకు నేడు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది.

ఇప్పటికే ఈ రంగంలో సోవియట్ గణనీయమైన విజయం సాధించింది. చైనా, జపాన్, ఆల్బేనియా పార్టీలు మినహా, ప్రపంచంలోని కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులంతా ఈ మహాసభకు హాజరయ్యారు. ఉత్తర, దక్షిణ వియత్నాం, ఉత్తర, దక్షిణ కొరియాల ప్రతినిధులు ఈమహాసభకు హాజరు కావటం ప్రత్యేకించి గమనార్హం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో విభేదాలను, చీలికలను కల్పించాలని చైనా పార్టీ నాయకత్వం చేస్తున్న యత్నాలు ఆనాటి కానాడు మరింత విఫలమౌతున్న వనడానికిదొక ప్రబల తార్కాణం.

చైనాపార్టీ ఎంతటి రెచ్చగొట్టే ధోరణలను ప్రదర్శిస్తూ నిందారోపణలను చేస్తున్నప్పటికీ సోవియట్‌పార్టీ నాయకత్వం ఎంతో హుందాతనంతో కూడిన చైఖరిని ప్రదర్శిస్తున్నది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతే తన పరమ ధ్యేయంగా వ్యవహరిస్తున్నది. ఈ ఉదాత్తతే సోవియట్ పార్టీ అగ్రగామిత్వానికి చిహ్నం.

చైనాపార్టీ నాయకు లనుసరిస్తున్న తప్పుడు సిద్ధాంతాలను, నిశితంగా విమర్శిస్తూనే, సమైక్య కార్యాచరణకు కలసిరావలసిందిగా చైనా నాయకులను సోవియట్‌పార్టీ ఆహ్వానించింది. మాస్కో–లోగాని, పెకింగ్‌లోగాని, ద్విపక్ష చర్చలకు తాము సిద్ధమేనని సోవియట్‌పార్టీ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ స్పష్టం చేశారు.

ప్రపంచంలో ఏ ఒక్క కమ్యూనిస్టు పార్టీ కూడా ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలకు ఆదేశాలిచ్చే అధికారం తమకున్నట్లువ్యవహరించరాదనీ పెత్తందారీపోకడలను ప్రదర్శించరాదనీ సోవియట్ పార్టీ మహాసభ స్పష్టంచేసింది. చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఈ కనీస నియమాలను గనుక పాటించినట్లయితే కాలక్రమేణ ప్రపంచ కమ్యూనిస్టుఉద్యమంలోఐక్యసౌధమే యుద్ధ జ్వాలలనుఅమెరికన్ సామ్రాజ్యవాదులు రగుల్చుతున్నారు.

వియత్నాంలోఅమెరికన్ సామ్రాజ్యవాదుల సాయుధ జోక్యం ఇందుకు ప్రత్యక్షనిదర్శన. ఉ.వియత్నాం ప్రజల వీరోచిత పోరాటానికి సోవియట్ అపారమైన సాయం అందచేస్తున్నది. సోవియట్‌పార్టీ మహాసభకు ఉత్తర దక్షిణ వియత్నాంలనుండి ప్రతినిధులు హాజరయ్యారు. సోవియట్ సహాయంతో అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధ విస్తరణ పథకాలను ఓడించగలమని వారు ఆత్మ విశ్వాసం ప్రకటించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులు వియత్నాంలో తమ యుద్ధవిస్తరణ విధానాలను విసర్జించకపోతే సోషలిస్టు దేశాలన్నీ మరింత హెచ్చుగా వియత్నాం ప్రజలకు సైనిక, ఆర్థిక సహాయాన్ని అందచేయగలవని సోవియట్ పార్టీ 23 వ మహాసభ తీర్మానించింది,

సామ్రాజ్యవాద యుద్ధోన్మాదుల కిదొక హెచ్చరిక.

సోవియట్‌పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ తననివేదికలో ఇలాఅన్నాడు,

"సామ్రాజ్యవాదుల దురాక్రమణ ధోరణి పెరిగినమాట నిజం. అయితే దానిఅర్థం ప్రపంచ శక్తుల బలాబలాలలో మార్పు వచ్చిందని అర్థంకాదు. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పైరుధ్యాలు ఆనాటి కానాడు తీవ్రతరమౌతున్న వనేవిషయాన్ని. ఈ దురాక్రమణధోరణి తెలియస్తున్నది. సామ్రాజ్యవాదులు ఏ పద్ధతులు, ఏ మార్గాలు అవలంబించినా, చారిత్రిక పరిణామం ప్రగతిని అదిమార్చగల స్థితిలో లేదు. ఇటీవల కాలంలోజరిగిన ఘటనలే ఆవిషయాన్ని స్పష్టంచేస్తున్నాయి."

పై మాటలలో వ్యక్తమైన దూరదృష్టి సోవియట్ పార్టీ మహాసభ చర్చలన్నిటిలోనూ వ్యక్తమౌతున్నది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన సిద్ధాంత విభేదాలను, చీలికలను సూత్రబద్ధ ప్రాతిపదికపై పరిష్కరించి కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను పునః స్థాపించుటకు సోవియట్ నిత్యమూ ప్రయత్నిస్తున్నది. నిజానికి ఈ విభేదాలను అవకాశంగా తీసుకొనే వియత్నాంలో అమెరికన్లు దురాక్రమణ యుద్ధం యింతకాలంగా సాగించగలుగుతున్నారు. కనుక అంతర్జాతీయ కమ్యూనిస్టుఉద్యమ ఐక్యతకు నేడు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది.

ఇప్పటికే ఈ రంగంలో సోవియట్ గణనీయమైన విజయం సాధించింది. చైనా, జపాన్, ఆల్బేనియా పార్టీలు మినహా, ప్రపంచంలోని కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులంతా ఈ మహాసభకు హాజరయ్యారు. ఉత్తర, దక్షిణ వియత్నాం, ఉత్తర, దక్షిణ కొరియాల ప్రతినిధులు ఈమహాసభకు హాజరు కావటం ప్రత్యేకించి గమనార్హం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో విభేదాలను, చీలికలను కల్పించాలని చైనా పార్టీ నాయకత్వం చేస్తున్న యత్నాలు ఆనాటి కానాడు మరింత విఫలమౌతున్న వనడానికిదొక ప్రబల తార్కాణం.

చైనాపార్టీ ఎంతటి రెచ్చగొట్టే ధోరణలను ప్రదర్శిస్తూ నిందారోపణలను చేస్తున్నప్పటికీ సోవియట్‌పార్టీ నాయకత్వం ఎంతో హుందాతనంతో కూడిన చైఖరిని ప్రదర్శిస్తున్నది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతే తన పరమ ధ్యేయంగా వ్యవహరిస్తున్నది. ఈ ఉదాత్తతే సోవియట్ పార్టీ అగ్రగామిత్వానికి చిహ్నం.

చైనాపార్టీ నాయకు లనుసరిస్తున్న తప్పుడు సిద్ధాంతాలను, నిశితంగా విమర్శిస్తూనే, సమైక్య కార్యాచరణకు కలసిరావలసిందిగా చైనా నాయకులను సోవియట్‌పార్టీ ఆహ్వానించింది. మాస్కో–లోగాని, పెకింగ్‌లోగాని, ద్విపక్ష చర్చలకు తాము సిద్ధమేనని సోవియట్‌పార్టీ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ స్పష్టం చేశారు.

ప్రపంచంలో ఏ ఒక్క కమ్యూనిస్టు పార్టీ కూడా ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలకు ఆదేశాలిచ్చే అధికారం తమకున్నట్లువ్యవహరించరాదనీ పెత్తందారీపోకడలను ప్రదర్శించరాదనీ సోవియట్ పార్టీ మహాసభ స్పష్టంచేసింది. చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఈ కనీస నియమాలను గనుక పాటించినట్లయితే కాలక్రమేణ ప్రపంచ కమ్యూనిస్టుఉద్యమంలోఐక్యసౌధమే

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ మహాసభ

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత అత్యావసరమని ప్రతినిధుల ఉద్ఘాటన

సోవియట్ ఇస్తున్న బహుముఖ సహాయానికి ఉత్తర దక్షిణ వియత్నామ్ ప్రతినిధుల కృతజ్ఞత

మాస్కో, ఏప్రిల్ 10

సోవియట్ యూనియన్ పట్ల, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ పట్ల ఆ మహాసభ బ్రహ్మాండమైన సౌహార్ద పూరిత మైత్రీ ప్రదర్శనగా తయారైంది. సోషలిస్టు దేశాలు, ప్రపంచ కమ్యూనిస్టు, కార్మికవర్గ ఉద్యమం సామ్రాజ్యవాద వ్యతిరేక, వలస వ్యతిరేక శక్తులు ఐక్యమై, ఐక్య కార్యాచరణను కొనసాగించాలని మహాసభహాలులో సమావేశమైన ప్రతినిధులందరూ ఒకరి తర్వాత మరొకరు ముందుకువచ్చి, స్పష్టమైన రీతిలో విజ్ఞప్తి చేశారు.

వియత్నాంలో అమెరికా కొనసాగిస్తున్న పైశాచిక యుద్ధంలో వియత్నాం ప్రజలు జరుపుతున్న వీరోచిత పోరాటానికి చెంతనే సహాయం అందివడానికి సమన్వయాత్మక చర్యలు కొనసాగించాలని మహాసభలో ఉపన్యసకు లందరూ విజ్ఞప్తి చేశారు. మహాసభ భవనంలో ప్రపంచంలోని అభ్యుదయ శక్తులందరూ సమావేశమై వుండగా, వారిని దర్శించడం ఎంతో ఉత్సాహం కలగజేసింది.

సభాప్రారంభ దినాన కేంద్ర కమిటీ నివేకను లియొనిడ్ బ్రెజ్నెవ్ విడుదల చేశారు.

"అందరికీ సంబంధించిన శత్రువుపుచవ్యతిరేకంగాపోరాడడానికి ప్రజలందర్నీ సన్నిహితపరచండి" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో మరొకసారి విజ్ఞప్తి ప్రతిధ్వనించింది. మహత్తర లక్ష్యమైన శాంతి, ప్రజాస్వామ్య, జాతీయ స్వాతంత్ర్యం సోషలిజం, కమ్యూనిజం కొరకు, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త కార్యాచరణను సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ, ముందుకు కొనిపోతుందని బ్రెజ్నెవ్ ఉద్ఘాటించారు.

చైనా ఒంటెత్తు పోకడ

మహాసభకు హాజరుకాని పెద్ద పార్టీలు చైనా, జపాన్, ఆల్బేనియా, ఇండోనీషియా కమ్యూనిస్టు పార్టీల మాత్రమే. ఇండోనీషియా పార్టీ, మహాసభకు హాజరగుటకు అంగీకరించినప్పటికీ అక్కడ కొనసాగుతున్న నిర్బంధ విధానం ఫలితంగా వారు హాజరగుటకు సాధ్యపడలేదు.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ తన సాధారణ పంథాను, కార్యక్రమాన్ని నడిచి పెడుతుందని మహాసభకుముందు అనేక బూర్జువా పత్రికలు విషప్రచారం చేశాయి. అటువంటి వారి ఊహలకు 23 వ మహాసభ స్వస్తి చెప్పింది.

"ఇన్ని సంవత్సరాలుగా సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి 20 వ 21 వ, 22 వ, మహాసభలు నిర్ణయించిన విధానాలే మార్గదర్శకంగా వుంటూవచ్చినవని విశ్వాసాన్ని సోవియట్ పార్టీ ప్రకటించింది.

ప్రపంచ వ్యాపితంగా విస్తరిస్తున్న కమ్యూనిస్టు ఉద్యమంలో పేర్వేరు దేశాల పార్టీలకుగల చారిత్రక పునాదులు, సాంప్రదాయాలదృష్ట్యా సిద్ధాంత విభేదాలు ఏర్పడటం అనివార్యం కాకపోయినా అసంభవం కాదు. కాగా అలా ఏర్పడిన విభేదాలను పరిష్కరించు కోవటానికి కొక మార్గం ఉన్నది. ఆ మార్గాన్ని సోవియట్ పార్టీ మహాసభ పునరుద్ఘాటించింది. ఆ మార్గాన్ని ఖచ్చితంగా అనుసరించటంద్వారా చిట్టచివరకు ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం సమైక్యతను సాధించగలదనటంలో సందేహంలేదు.

23 వ సోవియట్ పార్టీ మహాసభ చర్చలలోనూ ప్రసంగాలలోనూ వ్యక్తమయ్యే అంశం మరొకటికూడా ఉంది.

మూల విధానాలపట్ల దృఢమైన విశ్వాసం, సామ్రాజ్యవాద యుద్ధోన్మాదుల కుట్రలను సమైక్యంగా ఒడించాలని, ఓడించగలమనే నమ్మకం. కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు కల్పిస్తున్నవారిపర్యవలపట్ల సైతం ఆగ్రహం కాక బాధ, విచారం, సోవియట్ నాయకుల ప్రసంగాలలోనూ, సౌహార్ద ప్రతినిధుల సందేశాలలో స్పష్టంగా గోచరిస్తున్నాయి.

దూరదృష్టితో కూడిన రాజకీయ విధానం ఫలితంగా ఏర్పడే ఆత్మవిశ్వాసానికి, మనస్థైర్యానికి, దృఢదీక్షకు, ఈ ధోరణి తార్కాణం.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమైక్యతకు, భవిష్యత్తుకుఇది పెలుగు బాట.

గుంటూరుజిల్లా రేపల్లె మున్సిపాలిటీలో 1965–66 సంవత్సరపు పన్నుల వసూళ్ళలో సూటికి 99.3% వసూలయినది.

* * *

గుంటూరుజిల్లా గ్రామోద్యోగం సంఘ కార్యవర్గసమావేశం 23–4–66న సాయంత్రం 4 గంటలకు రేపల్లె తాలూకా నడింపల్లి గ్రామంలో జరుగుతుంది.

మసూద్ ఆలీఖాన్

అధ్యక్షులు, కేంద్రకమిటీ అధ్యక్షవర్గ సభ్యులు నికొలాయ్‌పొడ్గార్నీ చెప్పారు.

వ్యక్తి ఆరాధన తత్వంతో పెంపొందిన హానికరమైన విధానాలను ఏరివేసి న్యాయపరిపాలనను పటిష్టపరంతం చేయడానికి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ బ్రహ్మాండమైన కృషి చేసిందని చెప్పారు.

"స్టాలినిజానికి" సంబంధించిన కొన్ని అంశాలను దేశగానాకీయ జీవితంలో చూస్తాం. విదేశాలలో ఒక అలవాటైందని మూస్కో సిటీకమిటీ కార్యదర్శి తన ఉపన్యాసంలో చెప్పారు.

స్టాలిన్ విధానాలకు తిరిగి వెళ్ళేదిలేదు

వ్యక్తి పూజ, లెనినిస్టు సూత్రాల ఉల్లంఘన, పార్టీ సూత్రాల ఉల్లంఘన, సోషలిస్టు చట్టాల ఉల్లంఘనలూ అభివృద్ధిని అరికట్టాయి. వాటిని మా పార్టీ నిర్దయాత్మకంగా త్రోసిపుచ్చింది. ఆ చదలిపెట్టినవాటిని తిరిగి ప్రవేశపెట్టే సమస్యేలేదు.

20 వ మహాసభ రూపొందించిన విధానము, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అక్టోబరు ప్లీనం అందరు విశ్వసించదగిన హామీ అని ఎగోరిచెవ్ చెప్పారు. పై ఉపన్యాసాన్ని మహాసభ ప్రతినిధులు బ్రహ్మాండమైన కరతాళధ్వనులతో అభినందించారు. (కేంద్రకమ్యూనిస్టుపార్టీ అక్టోబరు ప్లీనంలో కృశ్చేవ్ రిటైర్‌మెంటుకు నిర్ణయం తీసుకోబడింది.)

మహాసభలోని మరొక విశేషమేమిటంటే, పాశ్చాత్య పత్రికలు ఏమి తోస్తాం చెప్పనప్పటికీ, చైనా సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం జేసినప్పటికీ, ఈ మహాసభలో సిద్ధాంత రాజకీయ సమస్యలపై వాదోపవాదాలు తీవ్రం చేయడానికి ఎట్టిప్రయత్నాలు జరగలేకు. చైనా వాదనల గురించి కొద్దిగా విమర్శజరిగిందికానిది. ఆగ్రహంతో కన్న విదారంతో. హృదయవేదనతో చేసిన విమర్శ అని ఆ విమర్శనా ధోరణి వ్యక్తచేసినది. అంతకు తప్పితే, చైనా సోవియట్ కమ్యూనిస్టు నాయకులపైన ఇతర సోషలిస్టుపార్టీలపైన సాగించిన దూషణలను ఎవరు లెక్కలోనికి తీసుకోలేదు.

పై చెప్పు సోవియట్ పార్టీ కేంద్రకమిటీ ఇతర నోరల పార్టీల ప్రతినిధులు చైనాలో సంబంధాలను మెరుగుపరచుకోవలసిన అవశ్యకతనుగూర్చి నొక్కిచెప్పారు. మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాల ప్రాతిపదికపై విభేదాలను పరిష్కరించుకోవానికై సంప్రతింపులు జరగాలని కూడా సూచించారు.

సోవియట్ యూనియన్ శాంతివిధానానికై అంటిపెట్టుకొని వున్నదని బ్రెజ్నేవ్ తన నివేదికలో స్పష్టంచేశారు. శాంతియుత సహజీవనాన్ని సాధించడం శాంతిని బలపరచడం సోవియట్ విధాన లక్ష్యాలని ఆయన పేర్కొన్నారు.

"పెట్టుబడిదారీ దేశాలలో అంతరంగిక వర్గ పరిణామాలు విషయంలోకాని, వలస దేశంలో జాతీయ విముక్తి పోరాటాల విషయంలో కాని, శాంతియుత సహజీవన సమస్యేలేదని పేరే చెప్పనవసరం లేదు. పీడితులకు–పీడకులకు మధ్య వలస పెత్తందార్లకు వలసపీడితులకు రిలియ్యే వారిమధ్య శాంతియుత సహజీవనం ఉండజాలదు" అని బ్రెజ్నేవ్ ఉద్ఘాటించారు.

వియత్నాంలో అమెరికా దురాక్రమణను సోవియట్‌పార్టీ మహాసభ నిర్ద్వంద్వంగా, నిశితంగా విమర్శించింది.

వియత్నాంలో అమెరికా సామ్రాజ్యవాదులు యుద్ధాన్ని తీవ్రతరం చేస్తే, వియత్నాంలో సోవియట్ యూనియన్ తనితర సోషలిస్టు దేశాలు ఇరోకిక సహాయం చేయడం తథ్యం" అని ఆయన అన్నారు.

వియత్నాం ప్రతినిధుల ప్రసంగాలు

ఉత్తర వియత్నాం వర్కర్లపార్టీ ప్రతినిధివర్గం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి లీపవాన్ నాయకత్వాన దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘటన ప్రతినిధి వర్గం వీరనారి యన్‌గుయెన్‌థీ నాయకత్వ మహాసభలో పాల్గొన్నారు. ఈ ప్రతినిధివర్గం మహాసభలో పాల్గొనడంవల్ల వీరవియత్నాం విముక్తి పోరాటంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం నెరపుతున్న సంఘీభావం ప్రస్ఫుటమయింది.

ఈ ప్రతినిధివర్గాల నాయకులు మహాసభలో ప్రసంగించిన సందర్భంలో సభా ప్రాంగణమంతా దీర్ఘ హర్షధ్వానాలతో మారుమోగింది సోవియట్ పార్టీ మహాసభకు తమ పార్టీ హృదయపూర్వక అభినందనలు విప్లవాభి వందనలు సందచేస్తూ "సోవియట్ పార్టీ మహాసభ మా దేశ ప్రజలకు సాయుధ బలగాలకు ఒక మహత్తరమైన తేజం కలుగజేసే శక్తి" అని ఉద్గరించారు.

లీదువాన్ ఇంకా ఇలా అన్నారు.:

కమ్యూనిస్టు వ్యవస్థను నిర్మించడమూ సోవియట్ యూనియన్‌లో జీవన ప్రమాణాలు పెంచడం, ప్రపంచశాంతికి, సోషలిస్టు శిబిర ప్రయోజనాలకు, యావత్తు మానవజాతి శ్రేయస్సుకు ఉపయోగకరం. అది జాతీయ విముక్తిఉద్యమాలకు తోడ్పడుతుంది. అంతేకాదు, యావత్తు ప్రపంచంలోని శ్రామిక ప్రజల, పీడితప్రజలకు తోడ్పడుతుంది. సోవియట్ ప్రజలు కమ్యూనిస్టు వ్యవస్థకు అవసరమైన భౌతిక, సాంకేతిక ప్రాతిపదికను నిర్మించడంలో ఇరోకికవిజయాలు సాధించాలని మేము హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము.

ఇంకా ఇలా అన్నారు :

ఎన్నో త్యాగాలు చేయవలసి వచ్చినా సరే వియత్నాం ప్రజలు విజయం సాధించే వరకు రాజకీయ సోవియట్ యూనియన్, చైనా, తదితర సోదరసోషలిస్టు ప్రపంచంలోని దేశ దేశాల ప్రజలు ఇస్తున్న అపారమైన సహాయంతో వియత్నాం ప్రజలు తుది విజయం సాధించడం తథ్యం"

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వమూ, ప్రజలు వియత్నాం ప్రజల పోరాటానికి ఇస్తున్న బహుముఖ సహాయానికి లీదువాన్ హృదయ పూర్వకమైన కృతజ్ఞత తెలియజేశారు.

వియత్నాం ప్రజల న్యాయమైన పోరాటానికి సానుభూతి తెల్పుతున్నందుకు దానిని బలపరుస్తున్నందుకు ఇతర సోషలిస్టు దేశాలకు, ప్రపంచ ప్రజలకు అయన కృతజ్ఞత తెల్పారు.

సోవియట్ యూనియన్‌తమ రెండవ మాతృభూమిగా కమ్యూనిస్టులు భావిస్తున్నారని లీదువాన్ అన్నారు. సోవియట్ ప్రజలు తమల్ని ఎన్నటికీ కష్టములో చేంబవిడవరనే విశ్వాసం వియత్నాం కమ్యూనిస్టులకు ఉన్నదన్నారు. తమ ప్రజల కోసం సోవియట్ సైనికులు ప్రాణాలర్పించారు అన్నారు.

దక్షిణ వియత్నామ్ విమోచన సంఘటన ప్రతినిధివర్గ నాయకులు యన్‌గుయెన్‌థీ ఒక్క వలుదని పని షి: ఈ మె అనేక మారులు అరెస్టయి, దీర్ఘకాలం జైళ్ళలో మగ్గింది. ఎన్నో చిత్ర హింసలకు గురియైంది. ఈమె జన్మస్థలం సైగాన్. విద్యార్థి దశనుండి విప్లవ కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తూవుంది. దేశ విముక్తికోసం పోరాడుతూవుంది. దక్షిణ వియత్నామ్ జాతీయ విముక్తి సంఘటన తరపున అమెమహాసభకు శుభసందేశాలు అందిస్తుదానికై సభ చేరికపైకి రాగానే సభ్యులు చేసిన సుదీర్ఘ హర్షధ్వానాలతో భవనం కప్పు ఎగిరిపోతుందా అనిపించింది. ఎర్ర నిడుపు దుస్తులు ధరించి వున్న ఈ వీరనారి ఆత్మవిశ్వాసం తొణికిసలాడే కంఠంతో ప్రసంగించింది.

అమెరికా దురాక్రమణదాడులకు వ్యతిరేకంగా తమదేశ ప్రజలు సాగిస్తున్న పోరాటంలో వీరు విజయం సాధిస్తారనే సంపూర్ణ విశ్వాసం తనకున్నదన్నారు. సోవియట్ ప్రజలు "దక్షిణ వియత్నాం ప్రజల నిజమైన సమరశీల మిత్రులు" అని అభివర్ణించారు. సోవియట్ ప్రజలు, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ తమకు ఇస్తున్న "అత్యీరాజకీయ, భౌతిక సహాయానికి జాతీయ విముక్తి సంఘటన తరపున తాను కృతజ్ఞత తెలియజేస్తున్నానన్నారు.

మహాసభకు సౌహార్దపూరితమైన శుభాకాంక్షలు అందజేశారు.

అమెరికా పాశవిక హింసాకాండకు వ్యతిరేకంగా వియత్నాం ప్రజలు సాగిస్తున్న పోరాటాన్నిగూర్చి వియత్నాం ప్రజల ప్రతినిధులిచ్చిన సోదాహరణంగా వివరించారు.

తరువాత వియత్నాంనుండి వచ్చిన సదరు అతను మంచిప్రతినిధులు విలేకరులకు అమెరికా కిరాతకకృత్యాలను గురించి వివరించారు.

గతంలో చాలా ప్రజల మూకతిరుగుబాటు హత్యకై ఉపయోగించిన పద్ధతులే నేడు అమెరికా బూదా దక్షిణ వియత్నాంలో ఉపయోగిస్తున్నది. ప్రజలను చంపడానికై భూగర్భ సొరంగాలు త్రవ్వి వాటిని విషవాయువులో నింపి ప్రజలను అందులో బంధించి చేస్తున్నారు. విప్లవకారులు దాక్కొనడానికి నిర్మించుకొన్న భూగర్భ నిర్మాణాలను అమెరికా సైనికులు గ్యాస్ ఛేంబర్స్‌గా హార్పిపేరిని వాన్‌టుంగ్ అనే ప్రతినిధి విలేకరులకు తెలియ జేశారు. ఇందులోకి స్త్రీలను, శిశువులను పసిపుల్లలోరి విషవాయుప్రయోగంతో నీరిని చంపుతున్నారని వెల్లడించారు.

ఈ మూక ఉమ్మడి హత్యలు సాగించడానికై అమెరికా సైనికాధికారులు ప్రత్యేక రసాయనిక సైనిక బృందాలను నియోగించారని అన్నారు.

"అమెరికా సైనికాధికార్లు 40 వ అమెరికా విషక్రిమి రసాయనిక యుద్ధ పరిశోధన సంస్థను వియత్నాంకు పంపించారు. ఈ ఈ సంస్థకు చెందినవారు వేలాది ఎకరాల పంటపై విషపద

కరువు ప్రాంతాల రైతాంగానికి విరివిగా అప్పులు ఇవ్వాలి

కర్నూలుజిల్లా కమ్యూనిస్టుసమితితీర్మానం

కర్నూలు, ఏప్రిల్ 9

కర్నూలుజిల్లాలో మహాబూబ్‌నగరం తాలూకా లిదివర ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించిన వెంటనే అక్కడి ప్రజలకు సక్రమంగా కరువు అప్పులు యివ్వకుండా అధికారులు నాథిస్తున్నారనీ అందుచేత వెంటనే కరువు అప్పులు యివ్వటమే కాకుండా ఉత్పత్తులు జారీచేయాలనీ యిటీవల జరిగిన జిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశంలో తీర్మానించారు.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశము గురించి సమావేశము అధ్యక్షులు కర్నూలు జిల్లా అసెంబ్లీలో జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రస్తుత జారీలు అంతర్జాతీయ రాజకీయపరిస్థితిపై రిపోర్టు యిచ్చారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పాల సుబ్బయ్య పార్టీ నిర్మాణము పార్టీ పంచు పనులను ప్రజా సంఘాలపై రిపోర్టు ప్రవేశపెట్టారు. వర్షాలు అనంతరం యీ క్రింది విషయాలను దృష్టిలోనుంచుకొని ఆందోళనం చేయాలని తీర్మానించారు.

ఏప్రిల్, మే నెలలో యీ క్రింది స్థలాలలో యీ క్రింది విధముగా పబ్లిక్ సభలు చేయాలని తీర్మానించారు.

స్థలము	వక్తృత్వ అంచనా	వాగ్దానములు
1. అల్లగడ్డ	రు. 4000	రు. 1800
2. గిద్దలూరు	రు. 2500	రు. 700
3. మార్కాపురం	రు. 1000	
4. ఆదోని	రు. 4000	
5. నందికొట్కూరు	రు. 500	
6. నంద్యాల	రు. 500	
7. కర్నూలు	రు. 2000	
8. ఆలూరు	రు. 1000	

తీర్మానాలు

ఈ క్రింది తీర్మానాలను సమితి ఆమోదించింది.

మార్కాపురం తాలూకాను కరువు ప్రాంతముగా ప్రకటించి పన్నులు లేదా కరువు అప్పులు యివ్వకపోతే. వర్షాభావం యిచ్చిన నాన అవసరం పాలుజేసి యిస్తూ వున్నారు. కరువులో సతమత మౌతున్న యర్రగొండ పాలెం సమితి యీలియాలో కరువు అప్పులు యివ్వక మార్కాపురం తాలూకా రైతాంగాన్ని నానాదాసు పెట్టుచూ వున్నారు.

ఆలూరు తాలూకాలో 21 గ్రామాలలో మంచినీటి కరువుకో ప్రజలు దాహపడుచూ వున్నారు. వెంటనే తాత్కాలికముగా లారీలతో మంచినీటి సరఫరా చేయాలని, నీటి యెద్దడి ప్రాంతాలలో పశుపక్షిజీవులకు మంచి నీటి బావులు త్రవ్వాలి.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వలన దాదాపు 93 గ్రామాల ప్రజలకు నీటిముంపు యేర్పడుతుంది. 52,000 ప్రజలు తమ నివాస స్థావరాలను వదలిపోవలసి వస్తుంది. 1 లక్ష 7 వేల యెకరాల సారవంతమైన భూమి యీ మునకపాలు అవుతుంది.

ఇంత పెద్దమొత్తాన నష్టం జరుగుతుంటే, ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదు. పైగా పలమేటి గ్రామంలో యెకరాకు రు. 50 నుండి రు. 650 వరకు చాలా తక్కువగా నష్ట పరిహారం యిస్తూ వున్నారు. ప్రస్తుత మార్కెట్టు ధరలను లెక్కలోకి తీసికోవటం లేదు. ఈ పరిస్థితివల్ల అక్కడివారు చాలా నష్టానికి గురియైనారు. ప్రాజెక్టు త్వరగా పూర్తి కావలసినదే., కానీనీటి ముంపు దాపిత గోడునుకూడా తీవ్రముగా ఆలోచించి సవరించాలి. ప్రస్తుతం ప్రభుత్వం యిస్తామని చెప్పే రేట్లు దాపితులకు సుతరాయు సరిపోవు.

ఈ పరిస్థితిపై ప్రభుత్వం నిపుణులతో కూడిన వొక సంఘాన్ని నియమిస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. వెనువెంటనే యీ కంపెనీ యేర్పాటుచేసి. నీటిముంపు దాపితులను సరియైన, సంతృప్తికరమైన పద్ధతిలో పరిహారం యిచ్చేటట్లు చూడాలి.

ముంపు దాపితులను సరియైన నష్ట పరిహారం యిచ్చకపోతే, వారిలో హర్తాళ్ళ సంఘాన్ని నియమిస్తామని కార్యాచరణ రూపమునూడా రచించుకుంటుంది. చేతులు కాలిన తరువాత, ఆకులు పట్టుకునే సిద్ధాంతము విడనాడాలి. 52,000 కుటుంబాలలో కూడుకున్న యీ సమస్యను సాంఘిక సమస్యగాను, త్వరలోనే పరిష్కరించి, ప్రభుత్వం యీ బాధితులను ఆదుకోవాలి.

సర్వాపురం మున్సిపాల్టికి పంచాయతీ కోర్టులేని దుస్థితి

సర్వాపురం, ఏప్రిల్ 9

సర్వాపురం మున్సిపాల్టీ 1956 లో ఏర్పాటు చేయబడింది. 1958 లో ఒకసారి, 1961 లో ఒకసారి మున్సిపాల్టికి చట్టం ఎన్నికలు జరిగాయి. కాగా ఇంతవరకు పంచాయితీ కోర్టుఏర్పాటు చేయనేలేదు.

1958 లో మేజరు పంచాయితీగా వున్న పుడు పంచాయితీకోర్టు వుండేది. దున్నపిన్ను అర్జీల లావాదేవీలను సంబంధించిన వివాదములు, మెయిన్టెనెన్సు పిటిషన్లు అవుడూ వుండేవి. మేజరు పంచాయితీ రద్దుచేయబడుటతోటే ఆ కోర్టుకూడా రద్దుకాలేదు.

ప్రస్తుతం సర్వాపురం మున్సిపాల్టికి పంచాయితీకోర్టు లేకపోవుటవలన పేద బుద్ధులగల ప్రజలకు సంబంధించిన చిన్న చిన్న లావాదేవీలుకూడా దేవుడ్లపై, మనసిటి కోర్టులకు వెళ్ళవలసి రావటం వల్ల ఎంతో డబ్బు వ్యయమవుతూ వున్నారు.

పంచాయితీలోను, మున్సిపాలిటీలోను సమస్యలే వేరు కోర్టులలో యిరువైపుల లవరాకు లేని పక్షంలో పెద్దల మధ్యవర్తిత్వం వలనగా న్యాయా న్యాయాలు నిష్టురంగా మిగుతు.

సర్వాపురం మున్సిపాల్టికి పంచాయితీ కోర్టు ఏర్పాటుకై విన్నపాలు జరిపి న్యాయశాఖ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఇప్పటికి ప్రజలు కోరుచున్నారు. (పి. ఆ)

పెద్దాపురంలో కాలేజీస్థాపనకు కృషి

పెద్దాపురం, ఏప్రిల్ 8

సహకార రాష్ట్రమంత్రులు శ్రీ రోటి రామస్వామి, పురపాలక రాష్ట్రమంత్రులు శ్రీ ఎస్. వెంకటరామనాయుడుగార్లు, పెద్దాపురం మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ మువ్వల రామారావుగారు వారి గౌరవార్థం సభ. విందు ఏర్పరచారు.

ఆ సభకు శ్రీ రాజాపత్సవాయి కృష్ణంరాజు, యం.యల్.ఏ అధ్యక్షత వహించారు.

శ్రీ మువ్వల రామారావుగారు మంత్రులకు యిచ్చిన సన్మానపత్రంలో "శ్రీ రాజాపత్సవాయి బుచ్చి నీతయ్యగారి ధర్మసత్రం నివసుండి యిదివరకే మహారాణి పేరున కాలేజి స్థాపించుటకు 3 లక్షలు కాంక్షను చేయబడినది. గాన వెంటనే కాలేజి స్థాపించు ఏర్పాట్లు చేయాలని" కోరారు. సభాయివాదారుగారు పోవుచు డ్రైనేజి స్కీము పంజూరు చేయించాలనీ, చెరువుపట్టు రక్షణకొరకు, రోడ్లు పాడై పోవుచున్నవనీ గాన కాంక్రీటు, పెద్దాపురంరోడ్ వాగు చేయించుటకు సహకరించుమంటి గ్రాంటు మంజూరు చేయించాలనీ, పెద్దాపురంలో సబ్‌కోర్టు స్థాపించవలసినదనీ, పాఠశాలల భవనాలు నిర్మించుటకు గ్రాంట్లు మంజూరు చేయించాలనీ కోరారు.

పట్టణ కాంగ్రెసు, యువజన కాంగ్రెసు కార్యవాహ సన్మానపత్రములు సమర్పించారు.

ఈ బెదిరింపు నోటీసులను తేనెల 20 వ తేదీలోగా అధికారులు ఉపసంహరించుకోవాలని, అలా ఉపసంహరించుకొనని పక్షంలో జిల్లాయూనియన్ కార్యవర్గి శ్రీ జె. సుధాకర రావు ఆ రోజునుండి గుంటూరులో నిరాహార వ్రతం ప్రారంభించటానికి, అలాగే 22 నుండి అన్ని డిపోల ఎదుట యూనియన్ బాధ్యులొక్కొక్కరు నిరాహార వ్రతాన్ని ప్రారంభించటానికి సహవేశం నిర్ణయించింది.

కార్పొరేషన్ అధికారులతో, యూనియన్ జరుపబడుతున్న సంప్రతింపుల సందర్భంగా ఏదో ఒక విధమైన రాజీ దుదిరినట్లు, ఇంకా అనేక రీతులుగానూ కొందరు వ్యాపింపజేస్తున్న పుకార్లను నమ్మవద్దనీ, కోర్కెల సాధనకై త్వరలో ప్రారంభించనున్న పోరాటానికి సంసిద్ధులై ఉండవలసిందిగాను యూనియన్ నాయకులు ఆర్. టి. సి. కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆగ్నేయాసియా వ్యవసాయాభివృద్ధి మహాసభ

జపాన్ మంత్రి ఆశాభావం

టోక్యో, ఏప్రిల్ 11

ఏర్పాటు చేయాలనుకొంటున్న ఆగ్నేయాసియా వ్యవసాయాభివృద్ధిశాఖ ఒక సంవత్సరంలో జరుగవచ్చునని తాను భావిస్తున్నానని జపాన్ అటవీశాఖ మంత్రి శ్రీ ఎల్‌చాన్‌లా అన్నారని జపాన్ వార్తా సంస్థ క్యోడో యీ రోజు ప్రకటించింది.

థాయిలాండ్ ఒక్కటి తప్ప ఆగ్నేయాసియాలో అన్నిదేశాలో ఆహారకొరత వున్నదనీ, యీ సమావేశంద్వారా ఆయా దేశాలకు జపాన్ ఆర్థిక, సాంకేతిక సహాయం చేయగలదని అయన నిన్న కనడావా నగరంలో ప్రసంగిస్తూ అన్నారని యీ వార్తా సంస్థ ప్రకటించింది.

జకార్తా నిర్ణయానికి సింగపూర్ హర్షం

సింగపూర్, ఏప్రిల్ 12

సింగపూర్‌కు గుర్తింపాలని ఇండోనేషియా ప్రభుత్వం చేసుకొన్న నిర్ణయానికి సింగపూర్ ప్రభుత్వం నేడు హర్షం ప్రకటించింది.

అయితే, జకార్తాలో దౌత్యసంబంధాలను పెట్టుకొనవానికిపూర్వంసింగపూర్ పరిశీలనా ప్రభుత్వంతోచర్చించగలదనివిదేశాంగమంత్రి శ్రీ ఎస్. రాజరత్నం వివరించారు.

ఇరుగుపొరుగు దేశాలన్నింటితోను స్నేహసంబంధాలు కొనసాగించటం సింగపూర్ ఏవనుకున్నదని అయన చెప్పారు.

విజయవాడలో తాత్కాలిక బస్సు రూట్లకు పర్మిట్లు

శ్రీ పి. వి. రాఘవయ్య ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 11

విజయవాడ సిటీబస్ ప్రయాణీకుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. వి. రాఘవయ్య యీ క్రింది విధంగా ప్రకటించుచున్నారు.

విజయవాడలో కొన్ని తాత్కాలిక రూట్లలో బస్సులు నడపవానికి విజయవాడ ఆర్.టి.ఓ. యీ నెల 12 లోపల దరఖాస్తులు పంపవలసిందిగా పిలువ నిచ్చారు. శాశ్వత రూట్లకోసం యిదివరకే కొంతమంది బస్సు యజమానులు దరఖాస్తులు పెట్టుకొన్నట్లు నాకు తెలిసింది. అయితే యిప్పుడు తాత్కాలిక రూట్లకై పిలుపు యివ్వబడింది.

తాత్కాలిక పర్మిట్లను ఆవిధేయవాళికి ఉద్దేశించి యీ వర్య తీసుకుంటున్నట్లు నేను భావిస్తున్నాను.

తాత్కాలిక పరిమిట్లు యివ్వని పక్షంలో శాశ్వత పర్మిట్లు యివ్వవానికి మూడుమాసాలు పడుతుంది. ఫలితంగా యీ వేసవికాలంలో ప్రజలు చాలా యిబ్బందులకు గురి అవుతారు. అందులో రిక్షా ఛార్జీలు అధికంగా వున్నాయి.

అందువలన వెంటనే తాత్కాలిక బస్సు పర్మిట్లు గ్రాంటు చేయవలసిందిగా, ఆర్. టి. ఓ.కు కృష్ణాజిల్లా కలెక్టరుకు యస్. టి. యో. కి. నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రజా సమస్యపై బస్సు యజమానులు సహకరింపవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పరిస్థితిపట్ల ప్రజలు అప్రమత్తులై వుండవలసిందిగా కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

అశోక్ మెహతా నాయకత్వాన అమెరికాకు ఆర్థిక ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

భారత పటుర్ద్రాశాకలో విదేశసాయంపై అమెరికా ప్రభుత్వంతోనూ, ప్రపంచబ్యాంక్‌తోనూ చర్చలు జరిపే నిమిత్తం ప్రణాళికల మంత్రి శ్రీ అశోక్‌మెహతా నాయకత్వాన భారత ఆర్థికసంఘం ఒకటి యీనెల 17 న వాషింగ్టన్‌కు బయలుదేరనున్నది.

సంవత్సరానికి భారతదేశానికి విదేశ హూరక ద్రవ్యం 150 కోట్లు డాలర్లు కావలసి వుంటుంది.

చతుర్థ సంవత్సర ప్రణాళికలో మొత్తం 750 కోట్ల డాలర్లు విదేశీ హూరకద్రవ్యం కావలసి వుంటుంది. దీనికో తిరిగి చెల్లించే మొత్తాలుగూడా కలిసి వుంటాయి.

ఈ సంఘంలో ప్రణాళికల సమస్యల కమిటీ కార్యదర్శి శ్రీ పి. గోవిందనాయర్, ప్రణాళికాసంఘ ఆర్థిక సలహాదారు డా. పి. యస్. క్రిష్ణస్వామి ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్థిక సంబంధాల శ్రీ బి. పి. రామస్వామి వుంటారు.

మళ్ళీ శ్రీ మెహతా మే 9 న స్వదేశానికి తిరిగి వస్తారని అనుకుంటున్నారు.

విశ్వవిద్యాలయాలచే భౌతిక భూగోళ పరిశీలన

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

పంజాబ్, గౌహతి, సాగర్ విశ్వవిద్యాలయాలు నిర్ణీత ప్రాంతంలో భౌతిక భూగోళ విషయాలపై పరిశీలన జరిపాయని వారి విషయంలో కొన్ని నిధులు చేశాయని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో రక్షణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. యం. థామస్ అన్నారు.

పంజాబ్, హైదరాబాదులలోనూ, గౌహతికి ఉత్తరంగావున్న ప్రాంతాలలోనూ, సాగర్ సదుపాలంలోవున్న దక్కన్ ప్రాంతాలలోనూ యీ విశ్వవిద్యాలయాలు పరిశీలన జరుపుతున్నాయని అయన అన్నారు.

ఇంకా కొన్ని ప్రాంతాలలో ఐదు విశ్వవిద్యాలయాలు పరిశీలన జరుపుతున్నాయని అయన అన్నారు.

కేరళ తిరుగుబాటు కాంగ్రెసుకు కామరాజ్ స్వాగతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

కేరళ తిరుగుబాటు కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరాలంటే నిరభ్యంతరంగా చేరవచ్చునని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేడిక్కడ అన్నారు.

నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ అయన యీ విషయం చెప్పారు. కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ అబ్రహాంతో కామరాజ్ రాష్ట్ర కాంగ్రెస్ నిరాధ్యక్ష సమస్యలపై చర్చలు జరిపారు.

రష్యన్ మిగ్ విమానాలు

అమెరికన్ అధికారి గాభరా

బుడాపెస్ట్ (హంగ్రీ) ఏప్రిల్ 12

తాము వాడుతున్న తక్కువవేగం యుద్ధ. 105 రకపు బాంబర్లకు వ్యతిరేకంగా, సోవియట్‌వారి మిగ్ 21 రకపు విమానాలు పడుతున్నాయి రంగంలోకి దిగితే, అందుకు ప్రతిక్రియగా తాము హోనోలులు విమానదాడులు చేయవలసి వస్తుందని అమెరికా ఉన్నతాధికారి ఒకరు నిన్నరాత్రి యిక్కడ చెప్పారు.

వియత్నాం రంగంలోకి మిగ్ విమానాలు వస్తే, అక్కడి పోరాట రూపమే పూర్తిగా మారిపోతుంది. మనం చాలా పెద్ద దెబ్బ తాచుకొనే స్థితిలో వస్తాం అని ఆయన చెప్పారు.

ధ్వని కంటె రెండురెట్లు వేగంగా వెళ్లే రష్యన్ మిగ్ విమానాలు, తమయిఫ్ 10 కంటే ఎంతో శక్తివంతమైనవి అని అయన వాపోయారు.

సైగాన్ ప్రధాని సూచనలకు విద్యార్థుల తిరస్కారం

పౌర ప్రభుత్వ ఆందోళన తిరిగి ప్రజ్వరిల్లే సూచన

సైగాన్, ఏప్రిల్ 11

పౌర పరిపాలన గురించి సైగాన్‌లో సాధారణ సహనోపనలు జరుపుచుండా వున్న ప్రధాని కాలోకీ ప్రతిపాదనను హ్యూ నగర విద్యార్థులు తిరస్కరించారు. దేవు 20 వేల మందితో పెద్ద ప్రదర్శన జరిపే బందును సన్నాహాలు చేస్తున్నారు.

సైగాన్‌లో కూడా పౌరసంఘాలు ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ పెద్దపెట్టున కరపత్రాలు పంచుతున్నారు. సాధారణసైనికుల ప్రాణాలు రక్షిస్తూ అ అసలు సైన్యాధికారులు ప్రభుత్వ భవనాల్లో వుండున్నారనీ, ధైర్యం వుంటే వారూ, సాధారణ సైనికులతోబాటు రంగంలోకి వెళ్ళాలని వారు ఆకరపత్రాల్లో డిమాండు చేస్తున్నారు.

అమెరికా సైనికుల హతం

సైగాన్‌కు 50 మైళ్ళ దూరంలోవున్న ఒక సైనికశిబిరంమీద గెరిల్లాలు నిన్నదాడిచేశారు. రేడియోలో అమెరికన్ సైనిక సంహారాలు చాలా మంది నష్టపడినట్లు సైగాన్‌లో అమెరికన్ సైనికాధికారులు ప్రకటించారు.

దాసాంగ్‌కు దక్షిణంగా 11 రోజులపాటు జరిపిన ఏరివేత కార్యక్రమంలో 61 మంది గెరిల్లాలూ తంపడేసి మరో 51 మంది అనుమానితులను అరెస్టు చేసినట్లు అమెరికన్లు ప్రకటించుచున్నారు.

సైగాన్‌కు తూర్పున పుర్‌పై రాష్ట్రంమీద గెరిల్లా స్థావరాలని చెప్పి అమెరికన్ బి.52 రకపు విమానాలతో దాడులు చేస్తున్నారు.

సైగాన్ వర్గాల కంగారు

ప్రభుత్వ సైన్యం చాలా భాగం యితర చోట్లకు తరలింపబడి వున్నందువల్ల, గెరిల్లాలు రెండు రెడిమెంట్ల బలం సమీకరించుకోగలిగితే వారు తాత్కాలికంగానైనా సైగాన్ నగరాన్ని ఆక్రమించుకోగలరని ప్రభుత్వ వర్గాలు కంగారు పడుతున్నవి.

శ్రీశైలం ప్రాజెక్టు కాఫర్‌డామ్‌ల నిర్మాణంలో చిక్కులు

అధిగమించబడినట్లు వార్త

హైద్రాబాద్, ఏప్రిల్ 12

శ్రీశైలం ప్రాజెక్టువద్ద కాఫర్‌డామ్‌ల నిర్మాణంలో నీటిఊటవల్ల ఏర్పడిన చిక్కులను అధిగమించినట్లు తెలుస్తోంది.

ఈ కాఫర్‌డాములు నిర్మాణంలో అత్యవసరంగా కావలసిన త్రవ్వకం యంత్రాలు, నీటి పంపులు విదేశాలనుండి దిగుమతి చేసుకోవలసివుంది కాని కేంద్రప్రభుత్వం విదేశీ మారకం యివ్వనందున పని దేశాల్లో లభ్యమైన యంత్రాలు వాడవలసి వచ్చింది. అయినప్పటికీ ఆంధ్ర ఇంజనీర్లు ఎంతో సాహసోపేతంగా పనిచేసి ఇప్పుడు ఈచిక్కులను అధిగమించారు. ఈ సంవత్సరంలోనే రవ్వను నిపుణులుకూడా ఈ ప్రాజెక్టు కాఫర్ నిర్మాణాన్ని ఇటీవల పరిశీలించి తగు సలహాలు యిచ్చారు.

ప్రస్తుతం ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన సిమెంటు లభ్యం కావడంవల్ల పనిజరుగుతుంది. విద్యుచ్ఛక్తి కోతవలన మూడు షిఫ్టులలోను పని అంతరాయం కల్గుతూంది.

ప్రాజెక్టు నిర్మాణం అనుకున్న ప్రకారం సాగాలంటే సిమెంటు, విద్యుచ్ఛక్తి పూర్తిగా సరఫరా కావాలని ప్రాజెక్టు నిర్వహణాధికారుల అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలను తీసుకోవడం అవసరమని అభిప్రాయపడుతున్నారు.

లోక్‌సభలో తె. యల్. రావు ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

వుండకపోతే అదనంగా 5 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అయి వుండేదని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్, మహారాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులను తప్ప చతుర్థ ప్రణాళికలో తీసుకున్న పెద్ద ప్రాజెక్టులు లేవని అయన అన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో ప్రారంభింపబడిన పథకాలు పూర్తి అయితేనే ప్రస్తుతం 1.9 కోట్ల ఎకరాల సాగునీరోదగుతుంది. 2.5 కోట్ల ఎకరాలు సాగుకాగలవని అన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో 502 ప్రాజెక్టులు ప్రారంభించారు. వీటిలో 300 పూర్తిఅయినాయి.

ఇందులు పనులు సరిగాలేవు అని వార్డర్ రావు అన్నారు.

నీటిపారుదల, విద్యుత్ అభివృద్ధిపట్ల దేశంలో అసహనత వున్నమాట నిజమేనని అయన ఒప్పుకున్నారు.

విజయవాడలో బియ్యానికి కటకట

పట్టణమంతా తిరిగినా రెండు కిలోలు దొరుకని పరిస్థితి

విజయవాడ, ఏప్రిల్ 12

విజయవాడలో బియ్యానికి విపరీతమైన కటకట ఏర్పడింది. పట్టణంలోని పేదవర్గాల ప్రజలేకాక, మధ్యతరగతి ప్రజలుకూడా పట్టణంలో పలుచోట్ల బియ్యం కోసం తిరుగుతున్నారు. ఎన్నికొట్లు తిరిగినా కిలో గింజలు కూడా లభ్యం కావడంలేదు.

వారం పదిరోజుల నుండి పరిస్థితి మరీ క్లిష్టంగా తయారైంది.

బియ్యం కొట్లవారిని విచారించగా పట్టణంలోని 194 డైరెక్టు బియ్యం దుకాణాలు, 81 కిరాణా దుకాణాలు, ఎఫ్. సి. ఐ. వారి సహకార దుకాణాలు, సిమెంటుఫ్యాక్టరీయనివారు సహకార విక్రయ సంఘం, పట్టణ సహకార స్టోర్సులు 55 మొత్తం పట్టణంలో 330 బియ్యం దుకాణాలకు రోజుకు 660 బస్తాల బియ్యం యిస్తున్నారనీ యివి ఎంతమాత్రం సరిపోవనీ కనీసం విజయవాడ పట్టణానికి రోజుకు 1500 బస్తా లయినా కావలసి ఉంటుందనీ అంటున్నారు.

దీనెంబరు నుండి మార్చి అఖరువరకు కొత్తపంటల తరుణంలో కొంతకొని నిల్వ చేసుకోవడం వలన కాని, చుట్టుపట్ల ప్రాంతాల నుండి పట్టణంలోకి బియ్యం తెచ్చుకోవానికి యిబ్బంది లేకపోవడంవలన గాని అంతగా పట్టణంలో బియ్యానికి యిబ్బంది కలుగలేదనీ, ఏప్రిల్ నెలారంభం నుండి ఈ కొరత ప్రారంభమైందని తెలుస్తున్నది.

పట్టణంలో ఉన్న బియ్యం దుకాణాలకు పౌర సరఫరాశాఖవారు యిచ్చే 15 రోజుల పర్మిట్లు మిల్లులకు తీసుకువెడితే అక్కడ సరకు ఉండబంలేదనీ, ఒకవేళ ఉన్నా అది నాసిరకం సరుకుగా ఉంటున్నదనీ, ఆ సరుకు తీసుకొనివచ్చి అమ్మితే అది కొనుటకే కేసులుపెట్టడం జరుగుతుందనీ ఎలాట్‌మెంట్ ఉత్తర్వుల కాపీలు తమకు చేరలేదని మిల్లర్లుచెప్పి జాప్యం చేస్తున్నారనీ బియ్యం దుకాణదారులు అంటున్నారు.

బియ్యం కొట్లవారిని విచారించగా పట్టణంలోని 194 డైరెక్టు బియ్యం దుకాణాలు, 81 కిరాణా దుకాణాలు, ఎఫ్. సి. ఐ. వారి సహకారదుకాణాలు, సిమెంటుఫ్యాక్టరీయనివారు సహకార విక్రయ సంఘం, పట్టణ సహకార స్టోర్సులు 55 మొత్తం పట్టణంలో 330 బియ్యం దుకాణాలకు రోజుకు 660 బస్తాల బియ్యం యిస్తున్నారనీ యివి ఎంతమాత్రం సరిపోవనీ కనీసం విజయవాడ పట్టణానికి రోజుకు 1500 బస్తా లయినా కావలసి ఉంటుందనీ అంటున్నారు.

దీనెంబరు నుండి మార్చి అఖరువరకు కొత్తపంటల తరుణంలో కొంతకొని నిల్వ చేసుకోవడం వలన కాని, చుట్టుపట్ల ప్రాంతాల నుండి పట్టణంలోకి బియ్యం తెచ్చుకోవానికి యిబ్బంది లేకపోవడంవలన గాని అంతగా పట్టణంలో బియ్యానికి యిబ్బంది కలుగలేదనీ, ఏప్రిల్ నెలారంభం నుండి ఈ కొరత ప్రారంభమైందని తెలుస్తున్నది.

పట్టణంలో ఉన్న బియ్యం దుకాణాలకు పౌర సరఫరాశాఖవారు యిచ్చే 15 రోజుల పర్మిట్లు మిల్లులకు తీసుకువెడితే అక్కడ సరకు ఉండబంలేదనీ, ఒకవేళ ఉన్నా అది నాసిరకం సరుకుగా ఉంటున్నదనీ, ఆ సరుకు తీసుకొనివచ్చి అమ్మితే అది కొనుటకే కేసులుపెట్టడం జరుగుతుందనీ ఎలాట్‌మెంట్ ఉత్తర్వుల కాపీలు తమకు చేరలేదని మిల్లర్లుచెప్పి జాప్యం చేస్తున్నారనీ బియ్యం దుకాణదారులు అంటున్నారు.

అక్టోబరు 2 వ తేదీకి పంజాబీసుబా ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

పంజాబు రాష్ట్రం విభజనవల్ల, సూతన పంజాబు సరిహద్దులను నిర్ణయించుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తర్వాత, అందుకు సంబంధించిన నిర్మాణ సమస్యలను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం పరిశీలనున్నదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ చెప్పారు.

పంజాబు రాష్ట్ర నాయకత్వంలోను, కాంగ్రెసుపార్టీ నిర్మాణంలోను ఏమైనా మార్పులు వుంటాయా అని పత్రికలవారు అడిగిన ప్రశ్నలకు కామరాజు పై సమాధానం చెప్పారు.

నేటి ఉదయం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్, మరో యిద్దరు అనుచరులు శ్రీ గురుదయాల్‌సింగ్ ధిల్లాన్, శ్రీ ప్రేమ్ సింగ్ ప్రేమ్‌లతో సహా న్యూఢిల్లీ కామరాజును కలుసుకున్నారు. శ్రీ రణబీర్‌సింగ్, పి.సి.సి. అధ్యక్షుడు భగవత్‌దయాల్‌శర్మ కామరాజును విడివిడిగా కలుసుకున్నారు.

ఈ మధ్య కాలంలో పంజాబులో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని వారు సూచించారు. ఈ సమస్యపైన ఎక్కువగా చర్చలు జరగనప్పటికీ, మంత్రివర్గంలో జరిగిన కొద్దిపాటి చర్చలలో ప్రస్తుతానికి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టవలసిన అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

పంజాబ్‌లోని హిందీ మాట్లాడే అత్యధిక సంఖ్య ప్రజలుగల ప్రాంతాలనన్నిటిని కలిపి హర్యానా రాష్ట్రం ఏర్పరుస్తామని ప్రభుత్వం లాంఛనప్రాయమైన ప్రకటన చేయాలని ఒక ప్రతిపాదన వచ్చింది. గత మార్చినెలలో కేంద్ర హోంమంత్రి నందా పార్లమెంటులో చేసిన ప్రకటనలో హర్యానా రాష్ట్రం ఏర్పరుస్తామనే అర్థం యిమిడివుందనీ, అందుచేత అటువంటి ప్రకటన చెయ్యవలసిన అవసరం లేదనీ అభిప్రాయ పడ్డారు.

పంజాబు ముఖ్యపట్టణం విషయంలోను, చైతోర్డు పరిధుల సందర్భంలో కొత్తగా ఏర్పడనున్న పంజాబు రాష్ట్రానికి, హర్యానా రాష్ట్రానికి మధ్య వుండాల్సిన సమిష్టి సంబంధాల విషయంలోకూడా సాధారణ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ మధ్యకాలంలో కొత్త రాష్ట్రాలు రెండూ సమిష్టి సంబంధాలను కొనసాగించాలనీ, వాటి నిర్మాణం పూర్తయి స్థిరపడిన తర్వాత వాటి యిష్టం ప్రకారం నిర్ణయించుకోవచ్చునని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

అస్తులు, అప్పుల విభజన విషయంలోను, ప్రభుత్వ సర్వీసుల విషయంలోను యిప్పటికే అనుసరించబడుతున్న మంచి పద్ధతులను అనుసరించ వచ్చునని అభిప్రాయపడ్డారు.

పై సూత్రం ప్రకారం అన్ని కార్యక్రమాలు నిర్వహింప బడవచ్చును.

పంజాబులోని కొండ ప్రాంతాలనుకూడా కలిపి విశాల హిమాచల ప్రదేశ్ నెలకొల్పాలన్నే ప్రతిపాదనను అమలుజరుపుటకు రాజ్యాంగ సవరణ సవరించవలసి వుంటుంది.

కొద్ది రోజుల్లోనే సరిహద్దు కమిషనుకు సంబంధించిన నిబంధనలు, సరిహద్దు కమిషనులో ఎవరెవరు వుండేదీ నిర్ణయించబడుతుంది. మహాత్మాగాంధీ వర్ధంతి అక్టోబరు 2 నాటికి సూతన రాష్ట్రాలు ఆవిర్భవిస్తాయి. ఈ లోపునే త్వర త్వరగా అందుకు అవసరమైన వివిధ చర్యలు తీసుకుంటారు.

రెండు మాసాల్లో 16 వేల అమెరికన్ సైనికులు హతం

హోచిమిన్ వెల్లడి

సింగపూర్, ఏప్రిల్ 11

ఈసంవత్సరం జనవరి, ఫిబ్రవరిమాసాల్లో వియత్‌కాంగ్ గెరిల్లాలు, 16 వేల సైగాన్ సైన్యాన్ని, మరో 16 వేల అమెరికన్ సైన్యాన్ని నష్టపరిచారని ఉత్తరవియత్నాం అధ్యక్షులు డాక్టర్ హోచిమిన్ ఈ వారం హనోయ్‌లోచెప్పినట్లుఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలియజేసింది.

ఈ రెండు నెలల్లో దక్షిణ వియత్నాంలో సైగాన్‌ప్రభుత్వానికీఅమెరికన్‌లకుపోరాడినమొత్తం 500 విమానాలనుకూడా గెరిల్లాలు కూల్చివేసినట్లు అయన చెప్పారు. మరో 3 వందల సైనిక శకటాలు గూడా నష్టపరచబడ్డవి.

మార్చి 8 నాటికి ఉత్తర వియత్నాం భూభాగం మీద 900 అమెరికన్ విమానాలు కూల్చివేయబడ్డట్లు ఆయన తెలియజేశారు.

అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న వియత్నాం ప్రజా పోరాటం దీర్ఘకాలం కొనసాగకతప్పదనీ, అంతిమ విజయం ప్రజలదేకాగలదనీ అయన చెప్పారు

గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ సరఫరాపట్ల ప్రభుత్వ అలక్ష్యం

లోక్‌సభలో శ్రీమతి విమలాదేవి విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే పథకాలకు అధికతర ప్రాధాన్యం యివ్వాలని లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి వి. విమలాదేవి ఇరిగేషన్ పద్దుపై చర్చలో పాల్గొంటూ వక్కాణించారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేస్తే, కుటీర పరిశ్రమలు వృద్ధిచెందగలవని ఆమె అన్నారు.

భారత పరిశ్రమలలో విదేశీ భాగస్వామ్యం తగ్గుముఖం

పారిశ్రామిక మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

1965 సంవత్సరంలో జారీ చెయ్యబడిన పారిశ్రామిక లైసెన్సులలోను, పరిశ్రమలలో విదేశాల భాగస్వామ్యం విషయంలోను గణనీయమైన తగ్గుదల వున్నట్లు పారిశ్రామిక మంత్రిత్వశాఖ వార్షిక నివేదిక తెలియజేసింది.

1965 సంవత్సరం జనవరి - అక్టోబరు మాసాలలో జరిగిన నగలు పారిశ్రామిక ఉత్పత్తి 184 సు పారిశ్రామిక ఉత్పత్తి సూచీకి ప్రాతిపదికగా తీసుకోగా 1964 లో కంటె 1965 లో 6.4 శాతం అధికంగా వుంది.

వివిధ పరిశ్రమల్లో వాటి ఉత్పత్తి శక్తికి తగిన విధంగా అదనపు యూనిట్లను చేర్చడం జరిగింది. టైర్‌కార్డు, పేపరు, పేపరుబోర్డు పైప్లు, ట్యూబులు, సోడాతప్పు, సిమెంటు, ఉక్కుపోత, వైర్‌రోప్స్, డీజిల్ ఇంజన్లు, బాల్‌బేరింగులు, ఎలక్ట్రిక్ మోటార్లు, కొన్ని రకాల కేబుల్స్, పైప్లు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలలో పైవిధంగా ఉత్పత్తిని పెంచుటేయుటకు అదనపు యూనిట్లను ప్రవేశపెట్టారు.

చక్కెర, సోడా ఉప్పు, తయారైనపుక్కు, అల్యూమినం, డీజిల్ ఇంజన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ మోటార్లు వగైరా ఉత్పత్తిచేసే పరిశ్రమల్లో ప్రస్తుతంవున్న శక్తిని పూర్తిగా వినియోగించు కోరంలో కూడ అభివృద్ధి కనిపిస్తోంది.

భారత - పాకిస్తాన్ ఘర్షణవల్ల అంతపరకూ అమలు జరుగుతున్న పన ఉత్పత్తి విధానాలలో అభివృద్ధి కరమైన మార్పుల

దప్పికగొన్న ప్రజలచే రైలు ఆపివేత

కర్నూలుజిల్లాలో తీవ్రమైన నీటికొరత ఫలితంగా

హైదరాబాద్, ఏప్రిల్ 12

కర్నూలు జిల్లాలోని కొన్నిప్రాంతాలలో చుంచునీటి కొరత తీవ్రరూపం దాల్చుతున్న సూచనలు కానవస్తున్నాయి.

బైనంతహాళ్, బంటువహాళ్ గ్రామాల ప్రజలు గుంతకల్లు పైపు వెళ్ళే రైలు ఖండిని గత ఆదివారంనాడు ఆపుచేసి, రైలు ఇంజన్‌లోని నీటిని తమకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

ఆ గ్రామాల ప్రజలు ఇంతకు పూర్వమే జిల్లా కలెక్టరుకు పంపుకొన్న అభ్యర్థనలో త్రాగడానికినీరుదొరకక తాము నానాఅవస్థలు పడుతున్నామని నివేదించుకొన్నారు. దానిపై కలెక్టరు ఆ గ్రామాలకు లారీలో నీరు సరఫరా చేస్తున్నారు. అ నీరు ప్రజలకు ఏమాత్రం సరిపోవటంలేదు.

రైల్వేపోలీసులు జోక్యం కల్పించుకొని, ప్రజలకు నచ్చజెప్పి, సద్దుబాటు చేశారు.

ఆ మార్గంలో వెడుతున్న రైలుబళ్లకు పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

రాయలసీమపట్ల ప్రభుత్వ నిరాదరణ

లోక్‌సభలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

పడేపడే కరువుచాయలపడుతున్న రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపటంలేదని లోక్‌సభలో స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ సి. ఎన్. నరసింహారెడ్డి ఇరిగేషన్ పద్దుపై చర్చలో పాల్గొంటూ విమర్శించారు.

వర్షపాతం పుష్కలంగావున్న ప్రాంతాలలోనే డాముల నిర్మాణానికి ప్రభుత్వం వందలకోట్ల డబ్బును కుమ్మరిస్తూంటే, రాయలసీమపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిరాదరణ మహాపాపంగాపుందని ఆయన గర్హించారు.

నూనె దిగ్బంధనంలో బ్రిటన్ పితలాటకం

మొజాంబిక్‌లోని మరో రేవుకు మనోలా ప్రయాణిస్తున్న వార్త

లండన్, ఏప్రిల్ 12

నూనెఓడ 'మనోలా' బీరా రేవునుంచి వెనక తిరిగి దర్బన్‌వేపు వెడుతూన్నా మొజాంబిక్‌లోని మరోరేవు లారెంకో మార్క్వేసు వెళ్ళవచ్చునని భావించబడుతూంది.

బీరా రేవుపట్నాన్ని ఓడల్ని అరికాయించే అధికారాన్ని మాత్రమే బ్రిటను భద్రతా సంఘంనుంచి సంపాదించింది. కనకలారెంకో మార్క్వేరేవును వెళ్ళేపక్షంలో బ్రిటన్ ఏమీ చేయలేదు. మనోలాను కొంతదూరం సాగనంపేక, దానిమీదకు పంపిన 11 మంది నైనికులనూ వెనక్కి తెచ్చుకొని బ్రిటిష్ ఫ్రిగేట్ టెర్విక్ వాయవ్యంగా బయలుదేరిపోయింది.

టెర్విక్ మనోలాను వెనుకకు తిప్పివేసి నట్లుయి ఆ ఓడ తెల్పెను తమకు దర్బన్ చేరేవరకూ పంచినీరు నిలవలు చాలవనీ, కనుక లారెంకో మార్క్వేరేవుకు వెళతానని చెప్పాడు.

లారెంకో మార్క్వేరేవులో అమునాతనమైన ఎయిన నడుపాయాన్నీ వున్నాయి. మనోలా తానుతెచ్చిన 15 వేల టన్నుల గ్రూడాయిలునూ అక్కడదింపివేస్తే రైలుమీదనో లాంచీలారీలమీదనో రొడీషియాకు పంపిస్తాడు.

బీరాలోనే గ్రూడాయిలును దింపగలిగితే రొడీషియాలోని ఉమ్‌తాలీలో వున్న నూనె శుద్ధి కర్మాగారానికి పైప్‌లైన్ గుండా పంపు చేయవచ్చును.

లార్డ్ కారాడన్ నివేదిక

రొడీషియా పరిస్థితిపై ఎప్పటి కప్పుడు తెలియపరుస్తూవుని బ్రిటన్ చేసిన వాగ్దానాన్ని అనుసరించి లార్డుకారాడన్ బ్రహ్మ కార్యదర్శి ఉథాంట్‌కు మొదటి నివేదికను పంపాడు. దానిని భద్రతాసంఘ సభ్యులకు పంపిస్తారు.

బీరారేవుకు వెళ్ళకుండా తిప్పివేయబడిన మనోలాదర్బాన్‌కు వెళ్ళకపోవచ్చునని అయన వ్రాసేడు.

దర్బాన్‌కు వెళ్ళమని టెర్విక్ కెప్టెను మనోలా కెప్టెనుకు సూచించాడు.

కాని దర్బాన్‌కు చేరేదాక సరిపడేంత మంచినీటి నిలవలు లేవని మనోలాకెప్టెను అన్నాడు. అయితే లారెంకోమార్క్వేరేవుకు చెళ్ళడానికి బయల్దేరుతున్నామని లార్డు కారాడన్ తనకు తెలిపేడు.

శనివారంనాడు భద్రతాసంఘం అత్యవసర సమావేశంలో బ్రిటన్‌కు ఇచ్చిన అధికారం పరిమితం. రొడీషియాకే పంపుకున్న నూనెను లారెంకో మార్క్వేరేవులో దింపుకుని బ్రిటన్ ఏమీ చేయలేదు.

నేటి ఉదయానికి మనోలా లారెంకో మార్క్వేరేవుకి 120 మైళ్ల దూరంలోవుంది. అది దక్షిణంగా గంటకు 12 మైళ్ళ వేగంతో ప్రయాణిస్తూంది. అదెక్కడికి వెడుతున్నదీ బ్రిటిషు విమానాలు గస్తీ తిరుగుతూ కనిపెట్టి వున్నాయి.

బీరా రేవులో జోన్సా—వి

బీరా, ఏప్రిల్ 11

మొజాంబిక్‌లోని బీరారేవు హార్బరులో గురువారాన్నే ప్రవేశించి, డాక్సుపై 2 మైళ్ళ దూరంలో నిలబడివున్న నూనెఓడ జోన్సా-వి నేడు డాక్సును సమీపించి నూనెపైపులకు దగ్గరలో నిలబడింది.

అయితే ఓడ కెప్టెను తాను నూనెను దింపబోవటం లేదనీ పంచినీళ్ళు తీసుకో దానికి వచ్చాననీ చెప్పాడు.

కాని, అంతా కాళీఅయిన కనీసం 5 వేల టన్నుల వరకయినా నూనె దింపవలసి వుంటుందన్నాడు. ఓడ ప్రోపెల్లర్లను మరమ్మతు చేయవలసివున్నదనీ, అవి నీటి పైపరకు తేలాలంటే ఆ నూనెను దింపవలసి వుంటుందనీ అన్నాడు.

కంపెనీ యజమాని నికోలస్ వార్డోలూన్నీఏవెన్సులో ప్రసంగిస్తూ ఓడహార్బరులోని వెనుకటికి సముద్రంలోకి తిరిగి రావాలంటే దారిలో ఒక ఇసుకమేటను దాటవలసి వున్నదనీ, దానిని దాటేటందుకై నాకు 5 వేల టన్నుల నూనెను దింపివేయవలసి వుంటుందనీ అన్నాడు. దానిని పోర్చుగీసు అధికారులు వప్పుకొన్నారు రొడీషియాకు పంపవద్దని చెప్పవచ్చు నన్నాడు.

నూనెను బీరా రేవులో దింపవద్దని జోన్సా-వి ఓడ కెప్టెనుకు తంతి పంపేననీ, కానీ అదింకా అక్కడకుచేరలేదనీ అన్నాడు.

జోన్సా - వి గ్రీకు ఓడ కాదు

బరాస, ఏప్రిల్ 11

రొడీషియాకు నూనె సంపకుండా నిరోధించేందుకు చట్టబద్ధమైన ప్రక్రియలన్నీ చేసి నిరుపయోగమయినదని భద్రతా సంఘానికి గ్రీకు ప్రభుత్వం తెలియబరచింది.

జోన్సా-వికి గ్రీకు రిజిస్ట్రేషను ఏప్రిల్ 8 ననే రద్దుపరచబడినదని గ్రీకు ప్రభుత్వం తెలిపింది.

మైసూరులో ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థుల సంఖ్య పెరుగుదల

బెంగుళూరు, ఏప్రిల్ 11

మైసూరు రాష్ట్రంలో నేడు 400 కేంద్రాలలో ప్రారంభమైన ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలకు 1,90,000 విద్యార్థులు హాజరవుతున్నారు. మైసూరులో ఇంతకు ముందెన్నడూ ఇంత హెచ్చు సంఖ్యలో విద్యార్థులు ఎస్.ఎస్. ఎల్.సి. పరీక్షలకు హాజరుకాలేదు.

ఆర్థిక సహాయానికై భారత్‌కు నేపాల్ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

నేపాల్ నూతన ప్రణాళికలో వ్యవసాయం, రవాణా అభివృద్ధికి భారత్ అధికంగా ఆర్థిక సహాయం చెయ్యాలని నేపాల్ ప్రధాని భారత ప్రధానితో చర్చల సందర్భంలో కోరినట్లు తెలుస్తోంది.

నేపాలు అభివృద్ధి పట్ల భారత దేశానికి ప్రత్యేక శ్రద్ధ కలదనీ, దక్షిణ ప్రణాళిక తుదిరూపం యివ్వబడుతున్నదనీ, ఆ సందర్భంగా భారత-నేపాల్ అర్థిక భాగస్వామ్యానికి సంబంధించిన విషయ అంశాలు పరిశీలింపబడతాయనీ శ్రీమతి ఇందిరాగాంధి ఫాపాతో చెప్పినట్లు తెలుస్తోంది.

12 వ తేదీ ఉదయం తిరిగి యిద్దరు ప్రధాన మంత్రుల మధ్య సుమారు 40 నిముషాలపాటు సంప్రతింపులు జరిగాయి. గురువారంనాడు యిద్దరు ప్రధాన మంత్రులు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేయవచ్చునని భావింపబడుతోంది.

ఇటీవల విదేశాలలో జరిగిన పర్యటనపై కలిగిన అభిప్రాయాలను ఇందిరాగాంధి, ఫాపా కోర్కాలైన అయనకు వివరించారు.

తాష్కెంటు ఒప్పంద వివరాలను భారత ప్రధాని ఫాపాకు తెలియజేశారు.

భారత - పాకిస్తాన్లు తమ తమ అర్థిక పరిస్థితులను అభివృద్ధి పరుచుకొనుటకు శాంతి అవసరమనీ, భారతదేశం తాష్కెంటు ఒప్పందానికి కట్టుబడి వుండుటకు సిద్ధంగా వుందనీ ఇందిరాగాంధి భారత నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు. ఉభయ దేశాల మధ్య అర్థిక, సాంస్కృతిక సంబంధాలు నెలకొనేవంద్వారా, ఉభయదేశాల మధ్య సంబంధాలు పటిష్ట పరచబడతాయనీ, తాష్కెంటు ఒడంబడిక సవరణ కాగలదనీ చెప్పారు.

తాను ఇటీవల సందర్శించినదేశాల ముఖ్య పట్టణాల్లో తాష్కెంటు ప్రకటనపట్ల ఉత్సాహం ప్రదర్శితమైందనీ, ఆచక్కదం అమలు జరగాలని ఎల్లెడలా ఆదుర్దా వ్యక్తమైందనీ చెప్పారు.

నేపాల్‌కు తిరిగి సందర్శించ వలసినదిగా ఇందిరా గాంధిని ఫాపా కోరారు. 1955 లో తన భార్యతో సందర్శనకు ఆహ్వానించేనని నేపాల్ సందర్శించడం తనకు సంతోషమేనని చెప్పి, వర్తమాన సంవత్సరంలో మాత్రం నేపాల్ వచ్చుటకు వీలుపడనని ఇందిరాగాంధి తెలియజేశారు.

భారత - నేపాల్ భాగస్వామ్యం క్రింద అమలు జరుగుతున్న అర్థిక ప్రణాళికలను గురించి వివరించి, నేపాల్ సహాయ సంఘంలోని వ్యక్తులను ప్రశంసించారు.

ప్రస్తుతం నిర్మాణ దశలోవున్న ప్రాజెక్టులపట్ల సంతృప్తి ప్రకటించారు.

విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్, స్టీల్‌మంత్రి శ్రీ దినేశ్‌సింగ్, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. యస్. ఝా, నేపాల్‌లో భారత రాయబారి శ్రీమన్నారాయణ 12 వ తేదీ ఉదయం ఇందిరాగాంధికి సంప్రతింపులలో సహాయ పడ్డారు.

ఫాపాకు విదేశాంగ కార్యాలయ ప్రతినిధి వర్గం, అర్థిక మంత్రిత్వశాఖ అధికారులు సహాయ పడ్డారు.

లాలి వార్తలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

అర్థిక, రాజకీయ విషయాల్లో భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, నేపాల్ మంత్రిమండలి అధ్యక్షుడు శ్రీ సూర్య బహదూర్‌థాపా మధ్య గంటసేపు సంప్రతింపులు జరిపారు.

సహవేశం స్నేహపూర్వకంగాను జరిగిందని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

నేటి సమావేశంలో సలహాదార్లు ఎవరూ పాల్గొనలేదని, రేపుమరో సంప్రతింపులు జరుగుతాయనీ చెప్పారు.

ఇతర అంశాలతో బాటు భారత, నేపాల్ ప్రజల అర్థికాభివృద్ధికి ఉభయదేశాలు పూర్తిగా సహకరించి కృషి చేయడానికి స్థిర నిశ్చయంతో వున్నాయని నేటిరాత్రి శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

ఉభయదేశాల మధ్య ప్రస్తుతం వున్న సత్సంబంధాలను అమరానందు అభివృద్ధి పరచుకుని, అవధర్మంతమైన సరిహద్దు సంబంధాలు సాగాలని శ్రీ సూర్య బహదూర్‌థాపా మరియు గంటసేపు సంప్రతింపులు జరిపారు.

నేపాల్ అర్థిక సహకారపట్ల భారత ప్రభుత్వం ప్రదర్శించే ఉత్సాహానికి, ఉచ్చే క్రియాశీల సహకారానికి నేపాల్ సంతోషం వెలిబుచ్చుతోందని ఆయన సహధానం చెప్పారు.

అంతర్జాతీయ సంబంధాల్లో ఉభయదేశాలు పరస్పర స్నేహం, అహింస విధానం, శాంతియుత సహజీవన విధానాలకు కట్టుబడి ఒకే విధానాన్ని అవలంబిస్తున్నాయని ఇందిరాగాంధికి సమాధానంగా అయనతెలిపినట్లు తెలుస్తోంది.

నేపాల్ రాజ దంపతులు మహేంద్ర, రత్నల భారత పర్యటన, భారత నాయకుల నేపాల్ పర్యటన ఉభయ దేశాల మధ్య గల మైత్రి సంబంధాలను మరింత పటిష్టపరచ మొగ్గుచూపాయని, భవిష్యత్తులో కూడా పరస్పరం యిట్టి పర్యటనలు ఉభయదేశాల ప్రజలను మరింత సన్నిహిత పరుస్తాయని శ్రీ ఫాపా చెప్పారు.

జూన్ మాసంలో దేశవ్యాపితంగా కోర్కెల దినం

అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు

బెంగుళూరు, ఏప్రిల్ 11

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను అదుపులో పెట్టాలి. జీవితావసర వస్తువుల కనీసపు స్వల్పఅవాయవసరవస్తువులను అందుబాటులోకి తేవాలి. అని తమ సంఘం ఇక్కడ సమావేశమైన రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంఘం అఖిల భారత సమాఖ్య డిమాండు చేసింది. జూన్ 23వ తేదీన దీనిమీద జరపాలని నిర్ణయించింది.

లోపభూయిష్టంగా వున్న జీతపు వ్యవస్థ సూచికలను సరిదిద్దేందుకు అన్ని రాష్ట్రాలలోను నిపుణుల సంఘాలు నియమించబడాలి. కనుక్షభత్యాన్ని జీతపు వ్యవస్థ సూచికలతో జతపరచాలి. మూడు సంవత్సరాలపాటు ఉద్యోగంలో వున్న తాత్కాలిక ఉద్యోగులెవర్నీ ప్రత్యామ్నాయం చూపకుండా తీసివేయరాదు. ఉద్యోగులకు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల్లో పాల్గొనే స్వేచ్ఛ వుండాలి. అందుకు వారికి తగు సౌకర్యాలు కల్పించాలి. ఉద్యోగ కార్యకర్తలమీద కక్ష వాటి చర్యలు జరపరాదు. అని ఈ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండు చేసింది.

కోర్కెల దినోత్సవం

జూన్ 8వ తేదీన దేశమంతటా కోర్కెల దినోత్సవం జరపాలని ఈ సమావేశం అనుబంధ సంఘాలకు పిలుపు యిచ్చింది.

ఏప్రిల్ 13 నుంచి బస్తర్ వారోత్సవం

సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రయత్నం

రాయపూర్, ఏప్రిల్ 11

బస్తర్ దుర్ఘటనలపైనయమించిన విచారణ సంఘంవారి అభిప్రాయాలను విస్తరింపచేయవలసివుందని సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రామ్‌సేవక్ యాదవ్ నేడొక పత్రికా విలేకరుల సభలో ప్రసంగిస్తూ అన్నారు. వారి విచారణాభిప్రాయాలు ప్రస్తుతం, తక్కువగా వున్నాయనీ, వాని వలన తగినంత ఫలితం వుండదనీ అన్నారు. బస్తర్‌లో చెలరేగిన సమస్యలు, మార్చి 13 నాటి సంఘటనలు, ఆదివాసీ సమస్యలగల యావత్తు పూర్వరంగాన్ని వివరించాలని వుందన్నారు.

ఏప్రిల్ 13 నుంచి ఒక వారంరోజులు చేపట్టదలచిన సంయుక్త సోషలిస్టుపార్టీ బస్తర్ వారోత్సవాలు జరుపుకున్నదనీ ఒక సుప్రీంకోర్టు జడ్జినీ, ఇద్దరు రాష్ట్రపు హైకోర్టు జడ్జీలనూ విచారణ సంఘంలో చేర్చి దాని విచారణాభిప్రాయాలను విస్తరింపచేయాలనే కోర్కె అనారంలో దాగా వినిపిస్తుందనీ శ్రీ యాదవ్ అన్నారు.

భరత్‌పూర్ జైలు ఘటనలు

రాజస్థాన్ శాసనసభలో మంత్రి ప్రకటన

జయపూర్, ఏప్రిల్ 11

ఏప్రిల్ 7 వ తేదీన భరత్‌పూర్ సెంట్రల్ జైలులో జరిగిన ఘటనలను గురించి విచారించేందుకు జైళ్ళ ఐ. జి. దెహ్రాదున్ జైళ్ళ మంత్రి శ్రీ మహబూబ్ మూసూర్ రాజ్యాన్ అసెంబ్లీలో నేడు చెప్పేడు.

జనసంఘ సభ్యులు శ్రీ బైరవ్‌సింగ్, సతీదేవంద్ర అగర్వాల్‌లాగ్లు తెచ్చినవాయిదా తీర్మానం సందర్భంగా మంత్రి ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన వృష్ట్యా వాయిదా తీర్మానం చర్చను స్వీకరించ అనుమతిని నిరాకరించారు.

భరత్‌పూర్ జైలులో లాకప్‌లో వున్న 12 మంది జైదీలు ఏప్రిల్ 7 న పారిపోవేందుకు కప్పురోని పైకి ఎక్కేరు. కాని, చుట్టూ బందోబస్తు గట్టిగా వున్నందున గ్రహించి అక్కడే నాలుగురోజులపాటు వుండి పోయి జైలు ఉద్యోగులెవ్వరూ దగ్గరకు రాకుండా రాళ్ళతో కొట్టుకూడ పడ్డారు. ఫలితంగా జైలు ఉద్యోగులు చాలామందికి గాయాలు తగిలాయని మంత్రి చెప్పేడు.

ఆ అల్లరిచేసిన వాళ్ళమీద తగుచర్యలు తీసుకొంటామని మంత్రి చెప్పేడు.

జైలు అధికారులు సరిగ్గా వ్యవహరించడం లేదనిగాని, తిండి బాగుండలేదనిగాని, ఖైదీలెవ్వరూ తనకుగాని, ఐ. జి. కి గాని తెలిపి వుండలేదు అన్నారు.

ఆఘటన అనంతరం విషయం విచారణకు జైళ్ళ ఐ. జి. భరత్‌పూర్ వెళ్ళేరని మంత్రి చెప్పేడు.

ఖైదీలు జైలు అధికారుల ప్రవర్తనను గురించీ, తిండిని గురించి చెప్పుకోదలచేరే గాని జైలు నుంచి పారిపోవలన లేదని నరేంద్రదేవ్‌అగర్వాల్, ఖైరవ్ సింగ్ గార్లు చెప్పేరు.

ఇటువంటి ఘటనలే జైపూర్, జోధ్‌పూర్‌లలో కూడా జరిగేయనీ. జైలు లక్షిత ఖైదీలను చిత్రహింసలు పెట్టేస్తున్నారనీ,వానిని గురించి విచారణ జరిపించాలనీ వారు కోరారు.

డ్రైనేజి కార్మికుల ప్రదర్శన విరమణ

కేరళగవర్నరు హామీపై

త్రివేంద్రం, ఏప్రిల్ 12

కేరళ గవర్నరు శ్రీ భగవాన్ సహాయ ఇచ్చిన హామీమీద సెక్రటేరియట్ ముందు ఒకరోజు ప్రదర్శనంచేస్తూ అనుమతి ప్రకటన పట్టిన 25 మంది డ్రైనేజ్ కార్మికులు తమ ప్రదర్శనను విరమించుకొని వెళ్ళిపోయారు.

శ్రీ సాహాయ కార్యాలయ సెక్రటేరియట్‌కు వెడుతూ ప్రధానద్వారంవద్ద ఎర్రజెండాలతో నినాదాలిస్తున్న డ్రైనేజ్ కార్మికులను చూసి తమ కారుదిగేరు. ఆ ప్రదర్శనకు కారణం తెలుసుకోగోరారు.

ఆ ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న శ్రీ కె. సి. వాసుదేవన్ (రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ) గవర్నరుతో మాట్లాడుతూ డ్రైనేజ్ కార్మికుల కోరికల విషయమై చదువుకున్న ఒప్పందాన్ని ప్రభుత్వం పాటించడంలేదనీ, ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తేవడానికే ప్రదర్శనయని వివరించారు.

గవర్నరు ఆ సమస్యను గురించి తెలుసుకొని మూడు రోజులలో సమాధానమిస్తానని, ప్రదర్శన విరమించుకోవలసిందని కోరారు. వారు అలాగే విడిపోయారు.

అక్టోబరులో జపాన్ ప్రధాని భారత పర్యటన

టోకియో, ఏప్రిల్ 12

జపాను ప్రధాని సాటో వచ్చే అక్టోబరులో గాని, ఆ తరువాతగాని అగ్నేయాసియాలోని భారత, పాకిస్థాన్, బర్మా, మలేషియా దేశాలను సందర్శించాలనుకొంటున్నట్లు తెలుస్తున్నవి.

ఎల్. ఐ. సి. వ్యాపారాభివృద్ధి

బొంబాయి, ఏప్రిల్ 11

జీవితబీమా కార్పొరేషను 1965-1966 ఆర్థిక సంవత్సరాంతానికి 15.62 లక్షల పాలసీలమీద 800 కోట్ల రూపాయలవుతైనా వ్యాపారం చేసింది. పచ్చే ఏడాదిఅంతకి 16.23 లక్షల పాలసీలమీద 683 కోట్ల రూపాయలకు వ్యాపారాన్ని విస్తృత పరచాలనినిశ్చయించుకొంది.

1964-65 లో కన్న '65 - '66 లో వ్యాపారంలో 14 శాతం అభివృద్ధి జరిగింది. రూపాయలలో చెప్పాలంటే 90 కోట్లకు పైగా పెరిగింది.

సాధారణ బీమారంగంలో ప్రీమియములు వలన కార్పొరేషనుకు వచ్చిన నికరాదాయం 1.71 కోట్లు. క్రితం సంవత్సరం అదాయం 46.52 లక్షలు మాత్రమే.

శాసనసభ్యుల బహిష్కరణాధికారం

గవర్నరు కున్నదేమో తెల్పుటకు హక్కుల కమిటీ

జయపూర్, ఏప్రిల్ 11

శాసనసభలో గవర్నరు ఉపన్యసించే సమయాన సభలో శాంతి భద్రతలు దెబ్బతినగల అవకాశాలేమిటో వివరించి తనకు నివేదించవలసిందిగా రాజస్థాన్ శాసనసభ స్పీకరు శ్రీరాడు నిహాల్ మిర్దా హక్కుల కమిటీని కోరారు.

గవర్నరు శాసనసభలో ఉపన్యసించే సమయాన 12 మంది ప్రతిపక్ష సభ్యులను శాసనసభనుంచి బహిష్కరించడం స్పీకరు అధికారాలను స్వాధీనత పరచుకోవడమేనని, ఆ విధంగా స్పీకరుయొక్క, సభ్యుల యొక్క హక్కులకు భంగం కలిగించబడిందనీ, ప్రతిపక్షసభ్యులు తెచ్చిన హక్కుల తీర్మానంమీదనూ లింగనిస్తూస్పీకరు అన్నారు.

ఫిబ్రవరి 26 న రాజస్థాన్ శాసనసభను ప్రారంభిస్తూ గవర్నరు ఉపన్యసిస్తున్నప్పుడు అడ్డుసవాళ్ళు వేసి దానిని విఘ్నంచేయదలచారని గవర్నరు 12 మంది శాసన సభ్యుల్ని బహిష్కరించేలా చేశారు.

'తాము కమ్యూనిస్టు వ్యతిరేకులేనట'

వియత్నామ్ బౌద్ధ నాయకుని ప్రకటన

సింగపూర్, ఏప్రిల్ 11

దక్షిణ వియత్నాంలో పౌర పరిపాలన కోసం జరుగుతున్న ఆందోళన కమ్యూనిస్టు అనుకూల ఆందోళన బొత్తిగా కాదని, అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య ప్రధాన కార్యదర్శి డా.గుయెన్‌థాంగ్‌థాయ్ నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

"మేము కమ్యూనిస్టు వ్యతిరేకులం. అంతేగాని అమెరికా వ్యతిరేకులంకాదు. అయితే మేము మా దేశాన్ని ప్రేమిస్తాం" అని ఆయన అన్నారు.

"వియత్‌కాంగ్ గెరిల్లాలు మాకో బౌద్ధ బట్టార్సుకోవడం తప్పు. కమ్యూనిస్టులను ఏడిపించాలంటే అమెరికన్లు మా దేశంలో వుండాలి. అయితే మమ్మల్ని వారు జానిలుగా పరిగణించడాన్ని సహించం" అని ఆయన చెప్పారు.

Books & Periodicals

"Revenue Test Part 1, and Criminal Judicial Test (Andhra Pradesh) Questions / Answers for all Parts Available. Apply: Account test Institute Madras-8"

ఓట్లు సంపాదనకు సాధనాలైన పంచాయతీలు

జయప్రకాశ్ విమర్శ

బొంబాయి, ఏప్రిల్ 1

పంచాయతీ వ్యవహారాలలో రాజకీయ పోకడ తగదనీ ప్రస్తుతం మన్నికలలో ఓట్లనే సంపాదనకు పంచాయతీలు సాధనంగా ఉపయోగింపబడుతున్నదని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిక్కడ విమర్శించారు.



వాటర్‌బరీస్ కాంపౌండ్ దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌకర్యములను నివారించుటకు శక్తిని కలిగించును.

వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్, బొంబాయి

BWJ-WH2393(A)



ఆచరణలో సోషలిజం

1. మధ్య ఆసియాలో సోషలిజం	—కాష్లిజేవ్		1-00
2. సోషలిజం, వర్తమానం, భవిష్యత్తు			0-15
3. హిస్సార్ లోయ	—పావెల్ ఉస్టీన్స్కీ	74	0-30
4. సోవియట్ సామ్యవాద రిపబ్లిక్కుల సమాఖ్య రాజ్యాంగచట్టం		108	1-25
5. సోవియట్ యూనియన్‌లో అంటు వ్యాధులను అదుపులోనికి తెచ్చుట	—విర్జానోవ్	110	0-45

పోస్టేజి అదనం — ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు, హైద్రాబాద్

ADMARK

త్రిచూర్‌లో పోలీసులచే ప్రజల గెంటివేత

మాంసం అమ్మవలసిందిగా అడిగినందుకు

త్రిచూర్, ఏప్రిల్ 11

స్థానిక పశువుల అనుమతి ఎదుట గుమిగూడిన సుమారు 500 మంది జన సమూహాన్ని చెదరగొట్టుటకు నిన్న పోలీసుసహాయం కావలసి వచ్చింది.

తమ్మర్ పంపుగల మామూలు రేట్లకు పాలిషిన్ పౌరెట్లలో పందిమాంసం అమ్మతామని ఆ అనుమతి అధికారి ప్రకటన చేసినందున ప్రజలు అక్కడ గుమిగూడారు. అమ్మవానికి మాంసం పౌరెట్లు లేవని అధికారి తెలియజేయడంతో ప్రజలు నిరుత్సాహపడ్డారు.

మాంసం యివ్వకపోతే తాము వెళ్ళేది లేదని ప్రజలు పట్టుబట్టారు. దానిపై అధికారి ప్రజలను చెదరకొట్టడానికి పోలీసు సహాయం కోరారు.

ఎన్నికలకోసం మాత్రమే యితర రాజకీయ పార్టీలతో పొత్తు కుదుర్చుకోవటం, కాంగ్రెసుకు నష్టదాయకం అని కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ చెప్పారు.



కెంప్‌వారి తామర మందు

చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28

KC-4186 TEL

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిత్ టెండరు నోటీసు

టెండరు నోటీసు నెం. RWS7/RCW/16/66 తేది : 5—4—1966

పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండిగాని లేదా ప్రసిద్ధి వహించిన సంస్థలవద్దనుండిగాని ఈ క్రింది పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, రూరల్ వాటర్ సప్లయి (రీజనల్ కమిటీ పథకం) సర్కిల్, హౌస్. నెం. 3—6—519 హిమాయతనగర్/ హైదరాబాద్ - 29. ఆంధ్రప్రదేశ్ వారికి క్రింద చూపిన ఒక్కొక్క పనికి ఎదురుగావున్న తేదీ సాయంత్రము 4 గంటలలోపల చేరాలి.

టెండర్లు అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు (ITS) తెరవబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

నెం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ఫారం వెల	దానికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు	పని పూర్తిచేయు కాల పరిమితి	టెండరు పత్రములు పంపు అమ్మకపు తేదీలు	టెండర్లు అమ్మకపు తేదీ	టెండరు పత్రములు కొనుటకు అప్లికేషన్ పెట్టుకొనుటకు ఆఖరుతేదీ	టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)
1.	పుధిర వాటర్ సప్లయి స్కీమ్ (బమ్మంజిల్లా) వైరానపేటలో ఇన్‌టేక్ వెల్స్ గాలరీ కట్టుట, పెర్‌కోలేటెడ్ ఆర్. సి. పైప్స్, వాటికి సంబంధించిన విడిభాగాలు సప్లయి చేయుట, ఇనస్టాలర్ డాపులను నిర్మించుట.	ఎస్. ఎస్. రు 3000/-	3	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ వాటర్ సప్లయి (రీజనల్ కమిటీ పథకం) డివిజన్, హౌస్, నెం. 2/1002/2 సహీదునగర్ హనుమకొండ, వరంగల్ (ఆం. ప్ర.)	3 నెలలు	రు. 32-64	18-4-66	23-4-66	5-5-66

నోట్ : టెండరు డాక్యుమెంట్లు ఖరీదు, గవర్నమెంటు ట్రెజరీలోగాని లేదా స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లోగాని, "U" remittance - III other remittances adjustable by the P. W. D. Offices" హెడ్‌క్రింద, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రూరల్ వాటర్ సప్లయి (రీజనల్ కమిటీ పథకం) డివిజన్, వరంగల్‌వారి పేరుతో, వలసా పద్ధతు ఫారముతో